Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

సంపుటి : 01 సంచిక : 244 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్, ఆదివారం 28-09-2025 పేజీలు : 12 వెల : 2/-

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. రిపోర్టర్లుగా అపాయింట్మెంట్ అయిన తర్వాత వారికి లైన్ అకౌంట్ కూడా ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9959479375

# తల్లిదండ్రులను పట్టించుకోకపోతే జీతం కట్



- శిల్పకలా వేదికగా గ్రూప్-1 విజేతలకు నియామక పత్రాల అందజేత
- మూడు లక్షల మంది పోటీ పడితే 562 మంది ఎంపికయ్యారన్న ముఖ్యమంత్రి
- తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేయవద్దని గ్రూప్-1 విజేతలకు సూచన

తల్లిదండ్రులను పట్టించుకోని ఉద్యోగుల వేతనంలో 10 శాతం వారికి చెల్లించేలా చట్టం తీసుకువస్తామని గ్రూప్-1కు ఎంపికైన ఉద్యోగులను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో గ్రూప్-1 విజేతలకు ముఖ్యమంత్రి నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, గ్రూప్-1 పరీక్షలకు మూడు లక్షల మందికి పైగా పోటీ పడిగా 562 మంది ఎంపికయ్యారని తెలిపారు. ఎంపికైన ఉద్యోగులెవరూ తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. ఒకవేళ తల్లిదండ్రులను పట్టించుకోని పక్షంలో వారి వేతనంలో 10 శాతం తల్లిదండ్రులకు అందేలా చట్టం తీసుకువస్తామని స్పష్టం చేశారు. అంతేకాకుండా, తాను డబ్బులు తీసుకుని గ్రూప్-1 ఉద్యోగాలు అమ్ముకున్నానని కొందరు దుష్ప్రచారం చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కుట్ర వెనుక కోచింగ్ సెంటర్ల హస్తం ఉందని ఆయన ఆరోపించారు. పదేళ్లు తెలంగాణ ప్రజలు అవకాశమిస్తే బీఆర్ఎస్ నేతలు విశ్వాసఘాతకులుగా మిగిలిపోయారని ఆయన విమర్శించారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో కూడా హైదరాబాద్‌లో మిస్ వరల్డ్ పోటీలు నిర్వహించి, ఇది అత్యంత సురక్షితమైన నగరమని నిరూపించామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో రక్షణ, శాంతిభద్రతల గురించి ఆలోచించాల్సిన అవసరం లేదని, శాంతిభద్రతల విషయంలో దేశంలోనే హైదరాబాద్ మొదటి స్థానంలో ఉందని కేంద్రం ప్రకటించిందని ఆయన తెలిపారు. శిల్పారామంలో ఏర్పాటు చేసిన 'ప్రపంచ పర్యాటక దినోత్సవం' కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, తెలంగాణలో కొత్త టూరిజం పాలసీని తీసుకువచ్చినట్లు తెలిపారు. గోల్కొండ, రామోజీ ఫిల్మ్ సిటీ వంటి ప్రముఖ పర్యాటక ప్రాంతాలు హైదరాబాద్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. ఎకో, మెడికల్, హెల్త్ టెంపుల్ టూరిజాన్ని ప్రోత్సహించాలని నిర్ణయించినట్లు చెప్పారు.

హైదరాబాద్ అంటే ఓల్డ్ సిటీ కాదని, ఒరిజినల్ సిటీ అని ఆయన వ్యాఖ్యానించారు. ప్రపంచ ప్రఖ్యాత నగరాలతో హైదరాబాద్ పోటీ పడుతోందని ఆయన అన్నారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని ఆయన పిలుపునిచ్చారు. పెట్టుబడులు పెట్టే వారికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. కేవలం సాఫ్ట్‌వేర్ కోర్సులతోనే విదేశాల్లో ఉద్యోగాలు వస్తాయని భావించరాదని, ఏటీసీలో శిక్షణ పొంది జర్మనీలో నెలకు రూ. 3.50 లక్షల వేతనం పొందుతున్న వారు ఉన్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మల్లేపల్లి ఐటీసీ ప్రాంగణంలో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ)ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2034 నాటికి తెలంగాణ 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు చదువుతో పాటు నైపుణ్యాలు కూడా అవసరమని ఆయన నొక్కి చెప్పారు. యువతలో నైపుణ్యాలను పెంపొందించడం కోసం టాటా టెక్నాలజీస్‌తో చర్చలు జరిపినట్లు తెలిపారు. వారి సహకారంతోనే ఐటీఐలను ఏటీసీలుగా అభివృద్ధి చేసినట్లు వెల్లడించారు. ఆటోమొబైల్ రంగంలో విస్తృత ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని, కానీ పరిశ్రమకు అవసరమైన నైపుణ్యాలు యువతలో కొరవడ్డాయని ఆయన పేర్కొన్నారు. నైపుణ్యం కలిగిన ఉద్యోగులు లభించడం లేదని పలు కంపెనీలు చెబుతున్నాయని అన్నారు. రూ. 2,400 కోట్ల వ్యయంతో 65 ఏటీసీలను ఏర్పాటు చేశామని, ఒక్కో కేంద్రంలో సుమారు 200 మంది ప్రవేశాలు పొందుతున్నారని తెలిపారు. ఈ కేంద్రాల్లో శిక్షణ పొందుతున్న వారందరికీ ఉద్యోగాలు లభిస్తున్నాయని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఇదే స్ఫూర్తితో మరో 51 ఏటీసీలను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ కేంద్రాల్లో శిక్షణ పొందే విద్యార్థులకు ప్రతి నెల రూ. 2 వేల స్టైఫండ్ ఇచ్చే ఆలోచనలో ఉన్నామని తెలిపారు. నిరుద్యోగుల పోరాటం వల్లే తెలంగాణ రాష్ట్రం సాకారమైందని, రాష్ట్రం ఏర్పడిన తరువాత పదేళ్లు గడిచినా యువత ఆకాంక్షలు నెరవేరలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

చదువు, సాంకేతిక నైపుణ్యం మాత్రమే మన భవిష్యత్తును మారుస్తాయని రేవంత్ రెడ్డి అన్నారు. ఈ రోజుల్లో సాంకేతిక నైపుణ్యం తప్పనిసరి అని ముఖ్యమంత్రి స్పష్టం

మిగతా 2లో



## ఉగ్రరూపం దాల్చిన మూసీ...

- 60 ఏళ్ల తర్వా ఉస్మాన్ సాగర్‌కు భారీ వరద.. గేట్లు ఎత్తి మూసీలోకి నీరు విడుదల చేశాం: జలమండలి ఎండీ
- గంటల్లోనే గండిపేటకు 16 వేల క్యూసెక్కుల వరద నీరు వచ్చిందని వెల్లడి
- శంకర్ పల్లి వంతెన నీటిమట్టం 16.5 అడుగులకు చేరిందని వెల్లడి
- ఎగువ ప్రాంతాల్లో పరిస్థితిని అంచనా వేస్తున్నట్లు తెలిపిన ఎండీ
- ఆరు దశాబ్దాల అనంతరం ఉస్మాన్ సాగర్‌కు భారీ వరద వచ్చిందని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి

హైదరాబాద్ మహానగరాన్ని ప్రకృతి విపత్తు కమ్మేసింది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా, చారిత్రక మూసీ నది దాదాపు మూడు దశాబ్దాలలో ఎన్నడూ చూడని విధంగా ఉగ్రరూపం దాల్చింది. జంట జలాశయాలైన హిమాయత్‌సాగర్, ఉస్మాన్‌సాగర్ (గండిపేట) గేట్లను తెరవడంతో, నగరంలోకి వరద నీరు వేగంగా ప్రవేశించింది. పురానాపూల్ బ్రిడ్జి వద్ద మూసీ నది ఏకంగా 13 అడుగుల ఎత్తులో ప్రవహిస్తుండటం

మిగతా 2లో

## వరదలో చిక్కుకున్న 6 ఇండ్లు 13 కుటుంబాలు, 30 మంది ప్రాణాలను

# కాపాడిన అధికారుల బృందం









3

## ఉగ్రవాదాన్ని కీర్తించడమే మీ పని.. ఐరాసలో పాక్‌ను ఏకిపారేసిన భారత్

2లో

## సంగారెడ్డి అంటే జగ్గారెడ్డి - జగ్గారెడ్డి అంటే సంగారెడ్డి



3

సత్యమేవ జయతే



# తల్లిదండ్రులను పట్టించుకోకపోతే జీతం కట్

చేశారు. గంజాయి కేసుల్లో అధికంగా ఇంజినీరింగ్ విద్యార్థులే పట్టుబడటం దురదృష్టకరమని ఆయన విచారం వ్యక్తం చేశారు. గంజాయికి బానిసలై విద్యార్థుల తల్లిదండ్రులకు బాధ కలిగించవద్దని హితవు పలికారు.గ్రూప్-1 ఉద్యోగాలను తాను 2కోట్లు, 3కోట్లకు అమ్ముకున్నట్లు కొందరు దుష్ప్రచారం చే శారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. గ్రూప్ 1 ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర మన తెలంగాణ/హైదరాబాద్: గ్రూప్-1 ఉద్యోగాలను తాను 2కోట్లు, 3కోట్లకు అమ్ముకున్నట్లు కొందరు దుష్ప్రచారం చే శారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. గ్రూప్ 1 ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులతో కనీసం తాను ఛాయ్ అయి నా తాగానా? అని అడిగారు. కుట్రపూరితంగా తప్పుడు ప్రచారం చేసినా, కేసు లు వేసినా తట్టుకున్నామన్నారు. కడుపు నిం డా విషం పెట్టుకొని నిరుద్యోగులను దెబ్బతీయాలని చూశారని చెప్పారు. అ యినా నిరుద్యోగుల భవిష్యత్ కోసం తాము కొట్లాడామని చెపారు. అర్జునుడికి చేప కన్ను మాత్రమే కనిపించినట్లు తనకు అభ్యర్థుల భవిష్యత్ మాత్రమే కనిపించిందని తెలిపారు.గ్రూప్-1 విజేతలకు శనివారం శిల్పకళా వేదికలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియామకపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ, 3 లక్షల మందితో పోటీ పడి... 562 మందిలో ఒకరిగా మీరంతా నిలిచారని విజేతలను కొనియాడారు. మీరే తెలంగాణ భవిష్యత్ అని విజేతలను ఉద్దేశిస్తూ వ్యాఖ్యానించారు. తెలంగాణ భవిష్యత్ నిర్మాణం చేసే బాధ్యత ఎంపికైన అభ్యర్థుల చేతుల్లోనే ఉదని వ్యాఖ్యానించారు. అధికారులుగా మారిన అభ్యర్థులు నవ్విన వాడి ముందు జారిపడ్డట్టు చేయొద్దని, బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. మనమంతా కలిసి దేశానికి తెలంగాణ మోడల్ చూపిద్దామని పిలుపునిచ్చారు. గ్రూప్ 1కు ఎంపికైన అభ్యర్థులు తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణంలో మీరు భాగస్వాములు కావాలని, తెలంగాణ భవిష్యత్ నిర్మాణం చేసేందుకు సహకారం అందించాలని కోరారు.ఇక నుంచి మీరు తెలంగాణ యంత్రాంగాన్ని నడిపించే ఆఫీసర్స్ అంటూ ఎంపికైన అభ్యర్థులను ఉద్దేశిస్తూ వ్యాఖ్యానించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వాములవుదామని పిలుపునిచ్చారు. మహారాష్ట్ర, గుజరాత్ మోడల్ కాదు.. తెలంగాణ మోడల్ సృష్టించాలని పిలుపునిచ్చారు. కొందరు కారణజన్ములమని భావించారు తెలంగాణకు వీరోచిత చరిత్ర ఉందని సిఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. సామాజిక న్యాయం, సమాన అవకాశాల కో సం తెలంగాణలో ఎన్నో పోరాటాలు జరిగాయని అన్నారు. తెలంగాణ గడ్డకు ఒక చరిత్ర, పౌరుషం ఉన్నాయని, ఏ మారుమూల పల్లెకు, గూడెంకు వెళ్లినా ఆ స్ఫూర్తి కనిపిస్తుందని వ్యాఖ్యానించారు. కానీ, కొందరు కారణజన్ములమని, వారి కుటుంబమే తెలంగాణ అని భావించారని విమర్శించారు. తెలంగాణ ప్రజలు నమ్మి వారికి బాధ్యతలు అప్పగిస్తే నమ్మక ద్రోహం చేశారని, నమ్మకద్రోహులుగా తెలంగాణ చరిత్రలో నిలిచిపోయారని అన్నారు. కాలం కలిసొచ్చి రెండుసార్లు గెలిస్తే కారణజన్ములు అనుకున్నారని ఎద్దేవా చేశారు. పదేళ్లు గ్రూప్- 1 నిర్వహించలేదు, వాళ్లు ఉద్యమకారులా..? అని ప్ర శ్నించారు. తెలంగాణ స్ఫూర్తి వారిలో లేదని పేర్కొన్నా రు. పదేళ్లుగా గ్రూప్ 1 పరీక్షలు నిర్వహించలేదంటే ఎం త బాధ్యతారాహిత్యమో ఆలోచించాలని కోరారు. తెలంగాణ కోసం త్యాగాలు చేసిన యాదయ్య, శ్రీకాంతాచారి, ఇషాన్ రెడ్డి లాంటి వాళ్ల త్యాగాలను అపహాస్యం చేశారని అన్నారు. గత ప్రభుత్వంలో అర్హత లేని వారిని పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లో సభ్యులుగా నియమించారని, ఆర్‌ఎంపి డాక్టర్లు, టీచర్లు కూడా పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లో సభ్యులుగా ఉన్నారని పేర్కొన్నారు. ఫలితంగా ప్రశ్న పత్రాలు జిరాక్స్ సెంటర్‌లో కనిపించాయని చెప్పారు. అందుకే తాము అధికారంలోకి రాగానే పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ప్రక్షాళన చేసి, ఉన్నతాధికారులను, ప్రొఫెసర్లను పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యులుగా నియమించామని తెలిపారు. అందుకే సమర్థవంతంగా పరీక్షలు నిర్వహించామని, ఇది కొంతమందికి నచ్చలేదని అన్నారు. గ్రూప్ 1 నియామకాలు ఆలస్యం కావడంలో కోచింగ్ సెంటర్ల కుట్ర ఉందని ఆరోపించారు. ఏళ్ల తరబడి నిరుద్యోగులు తీసుకునే కోచింగ్‌లు సెంటర్లకు ఆదాయ వనరుగా మారిందని మండిపడ్డారు. గత గ్రూప్-1 నోటిఫికేషన్ పూర్తికావడానికి ఏడేళ్లు పట్టిందని.. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం 19 నెలల్లో గ్రూప్-1 నియామకాలు పూర్తి చేయడం ఒక రికార్డు అని వ్యాఖ్యానించారు. తల్లిదండ్రులను గుండెల్లో పెట్టుకుని చూసుకోవాలి గ్రూప్ 1 ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులు తమ తల్లిదండ్రులను గుండెల్లో పెట్టుకుని చూసుకోవాలని సిఎం రేవంత్‌రెడ్డి సూచించారు. మీ భవిష్యత్తు కోసం శ్రమించిన తల్లిదండ్రుల బాధ్యత మీదే అని విజేతలను ఉద్దేశిస్తూ వ్యా ఖ్యానించారు. తల్లిదండ్రుల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే ఉద్యోగుల జీతాల్లోంచి 10 శాతం కట్ చేసి వారి ఖాతా ల్లో వేసామని చెప్పారు. త్వరలోనే ఈ చట్టం తీసుకురానున్నట్లు సిఎం వెల్లడించారు. ఉద్యోగ నోటిఫికేషన్లు వస్తూనే ఉంటాయి: భట్టి విక్రమార్క కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత టిజిపిఎస్‌సిని ప్రక్షాళన చేశామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. కూలీలు, పారిశుద్ధ్య కార్మికుల పిల్లలు అనేకమంది గ్రూప్ 1 సాధించారని అన్నారు. గ్రూప్-1 విజేతలు కొత్త జీవితం ప్రారంభించబోతున్నారని, రాష్ట్ర ప్రగతిలో కీలకపాత్ర పోషించబోతున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వం పదేళ్లుగా గ్రూప్-1 నోటిఫికేషన్ ఇవ్వలేదని.. కానీ, తాము ప్రభుత్వం ఇప్పటికే 60 వేల ఉద్యోగాలు ఇ చ్చామని తెలిపారు ఆది ఆరంభం మాత్రమే అని, ఉద్యోగ నోటిఫికేషన్లు నిరంతరం వస్తూనే ఉంటాయని తెలిపారు. కొందరికి చెంపదెబ్బ కొట్టినట్లుగా ఈ కార్యక్రమం ఉం దన్నారు. ఎవరి దయాదాక్షిణ్యాలతోనో మీరు విజేతలు కాలేదు, మీ విజయాలను కూడా అపహాస్యం చేసే ప్రయత్నం గత పాలకులు చేశారని విజేతలను ఉద్దేశిస్తూ భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. %

# తమిళ నటుడు విజయ్ ర్యాలీలో తొక్కిసలాట

వేల మంది అభిమానులు ఆయన ప్రసంగం వినడానికి మూకుమ్మడిగా ఉండడం కనిపించింది. ఆయన ప్రసంగిస్తున్న సమయంలో జనాన్ని అదుపు చేయడం కష్టంగా మారింది. దీంతో తొక్కిసలాట పరిస్థితి ఏ ర్పడింది. అనేక మంది స్పృహతప్పి పడిపోయారు. పరిస్థితి గమనించిన విజయ్ తన ప్రసంగాన్ని మధ్యలోనే ఆపేశారు. స్పృహతప్పిన వారి వద్దకు చేరుకునేలా వాటర్ బాటిళ్లను తన వాహనంపై నుంచే జనంలోకి విసిరారు. ఎమర్జెన్సీ అంబులెన్సులకు దారి ఇవ్వాల్సిందిగా తన మద్దతుదారులకు విజ్ఞప్తి చేశారు. భారీ సమూహంలో అతికష్టం మీద అక్కడికి చేరుకున్న అంబులెన్సుల్లో బాధితులను ఆస్పత్రులకు తరలించారు. %ూశ్రీంశీ =ఝఃం% - స్వదేశీ 4జి నెట్‌వర్క్ వచ్చేసింది ముఖ్యమంత్రి స్టాలిన్ దిగ్భ్రాంతి ఈ విషాద సంఘటన సమాచారం తెలియగానే ముఖ్యమంత్రి స్టాలిన్ దిగ్భ్రాంతి చెందారు. “ కరూర్ నుంచి వస్తోన్న సమాచారం ఆందోళన కలిగిస్తోంది. ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న బాధితులకు అన్ని విధాలా సాయం అందించాలని ఆ రోగ్యశాఖ మంత్రి, కలెక్టర్‌కు సూచించా. కరూర్ లో సాధారణ పరిస్థితులు తీసుకు వచ్చేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు ఉన్నతాధికారులను ఆదేశించా. డాక్టర్లకు, పోలీసులకు సహకరించాలని కరూర్ పౌరులకు విజ్ఞప్తి చేస్తు న్నా” అని సిఎం ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. ప్రధాని మోడీ దిగ్భ్రాంతి న్యూఢిల్లీ: తమిళనాడు లోని కరూర్‌లో టివికె అధినేత, నటుడు విజయ్ ర్యాలీలో జరిగిన తొక్కిసలాటలో 36 మంది మృతి చెందడంపై ప్రధాని మోడీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తొక్కిసలాట సం ఘటన తీవ్ర దురదృష్టకరమని పేర్కొన్నారు. మృ తుల కుటుంబాలకు సంతాపం వ్యక్తం చేశారు. గా యపడిన వారు త్వరగా కోలుకోవాలని, మృతుల కుటుంబాలకు అండగా ఉంటామన్నారు. గుండె పగిలింది: కరూర్ ఘటనపై విజయ్‌తమిళనాడులో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ప్రముఖ నటుడు, తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధినేత విజయ్ నిర్వహించిన ప్రచార సభలో జరిగిన తొక్కిసలాటలో 36 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 60 మందికి పైగా తీవ్ర గాయాలపాలయ్యారు. ఈ దుర్ఘటన శనివారం సాయంత్రం కరూర్ పట్టణంలో జరిగింది.వివరాల్లోకి వెళితే... టీవీకే పార్టీ తరఫున విజయ్ రాష్ట్రవ్యాప్త ప్రచారంలో భాగంగా కరూర్ లో ఏర్పాటు చేసిన సభకు అభిమానులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. విజయ్ వేదికపై ప్రసంగిస్తున్న సమయంలో సభా ప్రాంగణంలోని ఇరుకైన ప్రాంతంలో ఒక్కసారిగా జనం ముందుకు తోసుకురావడంతో తీవ్ర గందరగోళం చెలరేగింది. ఈ క్రమంలో జనం ఒకరిపై ఒకరు పడిపోవడంతో ఊపిరాడక, కిందపడి నలిగిపోయి 36 మంది అక్కడికక్కడే మరణించారు. మృతుల్లో మహిళలు, చిన్నారులు కూడా ఉన్నారు.సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, సహాయక బృందాలు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. క్షతగాత్రులను హుటాహుటిన సమీప ఆస్పత్రులకు తరలించారు. గాయపడిన వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ముగ్గురు చిన్నారులు ఇంటెన్సివ్ కేర్ యూనిట్ లో చికిత్స పొందుతున్నారు.దన వ్యక్తం చేశారు. “నా గుండె పగిలిపోయింది. మాటలకు అందని, వర్ణించలేని బాధతో కుమిలిపోతున్నాను. కరూర్ లో ప్రాణాలు కోల్పోయిన నా సోదర సోదరీమణుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను” అని ఆయన ‘ఎక్స్’ (ట్విట్టర్) వేదికగా పేర్కొన్నారు. తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ ఈ దుర్ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తక్షణమే రూ. 10 లక్షలు, గాయపడిన వారికి రూ. లక్ష చొప్పున పరిహారం ప్రకటించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. ఘటనకు గల కారణాలను తెలుసుకోవడానికి, భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సిఫార్సులు చేయడానికి న్యాయ విచారణకు ఆదేశించారు. ప్రధాని మోదీ, ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ సహా పలువురు జాతీయ నాయకులు ఈ విషాదం పట్ల సంతాపం ప్రకటించారు.

# ఉగ్రరూపం దాల్చిన మూసీ...

ఈ పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోంది. ఈ మహా ప్రవాహం కారణంగా నగరంలో జనజీవనం పూర్తిగా స్తంభించిపోయింది. లోతట్టు ప్రాంతాలు పూర్తిగా నీట మునిగాయి, దీంతో ప్రజలు తీవ్ర ఆందోళనలో ఉన్నారు.గ్రేటర్ హైదరాబాద్ నగరంపై ప్రకృతి కన్నెర్రచేసింది. ఓవైపు భారీ వర్షాలు.. మరోవైపు మూసీనది వరదలు.. మహానగరాన్ని వణికించాయి. లోతట్టు ప్రాంతాల ప్రజలను కంటిమీద కునుకుల హైదరాబాద్ నగరంపై ప్రకృతి కన్నెర్రచేసింది. ఓవైపు భారీ వర్షాలు.. మరోవైపు మూసీనది వరదలు.. మహానగరాన్ని వణికించాయి. లోతట్టు ప్రాంతాల ప్రజలను కంటిమీద కునుకులేకుండా చేశాయి. వేల మందిని పునరావాస కేంద్రాలకు తలదాచుకునేందుకు కారణమయ్యాయి. మూసీనది వదరలతో అక్కడి జనజీవనం పూర్తిగా స్తంభించిపోయింది. నదిపై ఉన్న పలు బ్రిడ్జీలపై నుండి వాహన రాకపోకలు నిలిచిపోయాయి. ఎంజీబిఎస్ నుండి పూర్తిగా వరదనీరు నిండిపోయింది. బస్సులు బస్‌డిపోలకే పరిమితమయ్యేలా మూసీవరద చేసింది. అయితే, మూసీనదీ వెడల్పు 700 అడుగులుగానే కనిపిస్తుంది. కానీ, వరదలు వస్తే మాత్రం కిలోమీటర్ మేర విస్తరిస్తున్నది. ఫలితంగా నదీ వెంటుండే బస్తీలు నీట మునుగుతున్నాయి. మహానగరంతో పాటు శివారు ప్రాంతాల్లో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో చారిత్రక మూసీ నది ఉగ్రరూపం దాల్చింది. దాదాపు మూడు దశాబ్దాలలో ఎన్నడూ చూడని విధంగా తీర ప్రాంతాలను మూసీనది ముంచెత్తింది. నదీ వెంబడి ఉన్న లోతట్టు ప్రాంతాల్లో నివసిస్తున్న 1000 మందికిపైగా ప్రజలను తాత్కాలిక పునరావాస కేంద్రాలకు అధికారులు తరలించారు. - మూసీ ముంచెత్తడం వెనక రేవంత్ కుట్ర నదిలోకి 14,000 క్యూసెక్కుల నీరు.. హైదరాబాద్ శివారులోని జంట జలాశయాలైన హిమాయత్‌సాగర్, ఉస్మాన్‌సాగర్ (గండిపేట)ల 17 గేట్లను తెరవడంతో 14,000 క్యూసెక్కుల నీరు మూసీలోకి వదులుతున్నారు. హిమాయత్ సాగర్ 6 గేట్లు ఎత్తి 6,000 క్యూసెక్కుల నీటిని మూసీనదిలో చేరుతుంది. ఉస్మాన్‌సాగర్ 11 గేట్లు ఎత్తి 8,000 క్యూసెక్కుల నీరు మూసీనదిలోకి వదులుతున్నారు. ఈ 14 వేల క్యూసెక్కుల నీటితో పాటు భారీ వర్షాలతో నగరంలోని వరదనీరంతా మూసీలోకి చేరుతుంది. దీంతో వరద ప్రవాహం ప్రమాదకరంగా మారింది. నగరంలోని పురానాపూల్ శివాలయంలో



వరద నీటిన చిక్కుకుపోయిన నలుగురు ఆలయ సిబ్బందిని హైడ్రా డీఆర్‌ఎఫ్ సిబ్బంది కాపాడింది. శివాలయంపైనే పూజారి కుటుంబం ఉండిపోగా, వారికి టిఫిన్స్, భోజనాలు అందించారు. మూసీ వరద ఉధృతికి మహాత్మా గాంధీ బస్ స్టేషన్ (ఎంజీబీఎస్) పూర్తిగా నీట మునిగింది. పురానాపూల్ వంతెన వద్ద 13 అడుగులమేర ప్రమాదకరంగా మూసీ ప్రవహిస్తోంది. చాదర్‌ఘాట్‌లోని లెవల్ వంతెన, మూసారాంబాగ్ వంతెనపై నుంచి కొన్ని అడుగుల మేర వరద నీరు ప్రవాహించింది. దీంతో అధికారులు ముందుగానే ఆ వంతెనల పై నుంచి రాకపోకలను నిలిపివేశారు. మూసారాంబాగ్ బ్రిడ్జి పక్కనే నిర్మిస్తున్న హై లెవెల్ బ్రిడ్జిని సైతం వరద ముంచెత్తడంతో నిర్మాణ సామాగ్రి కొట్టుకుపోయింది. చాదర్‌ఘాట్ వంతెన వద్ద భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. చిన్న బ్రిడ్జి మూసివేయడంతో, పెద్ద బ్రిడ్జి పైనుంచి వాహనాలు రాకపోకలు కొనసాగించాయి. అంబర్‌పేట్, - దిల్‌సుఖ్‌నగర్ రహదారి పూర్తిగా మూసివేశారు. తెలంగాణ మోడల్ సృష్టిద్దాం నీటమునిగిన ఎంజీబిఎస్.. శుక్రవారం అర్ధరాత్రి వేళ మూసీ వరదనీరు ఎంజీబీఎస్ ప్రాంగణంలోకి చేరడంతో బస్సుల రాకపోకలను అధికారులు తాత్కాలికంగా నిలిపివేశారు. ఎంజీబీఎస్ బస్ స్టేషన్‌కు వెళ్లే రెండు ప్రధాన బ్రిడ్జిలు నీట మునిగాయి. వరద ఎంజీబీఎస్‌లోకి చేరిన తక్షణమే, డీఆర్‌ఎఫ్ సిబ్బంది యుద్ధ ప్రాతిపదికన స్పందించారు. డిఆర్‌ఎఫ్ సిబ్బంది తాళ్ల సాయంతో ప్రయాణికులను సురక్షితంగా బయటకు తీసుకెళ్లారు. ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా, ఎంజీబీఎస్ నుంచి బయలుదేరే బస్సులను నగరంలోని ఇతర ప్రాంతాల నుంచి మళ్లించారు. %ూశ్రీంశీ =ఝఃం% - ఏ క్షణమైనా షెడ్యూల్? పునరావాస కేంద్రాల్లో నిర్వసితుల తరలింపు మూసీనది వరద ప్రభావిత ప్రాంతాల్లోని కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు తరలించి, పునరావాస కేంద్రాల్లో అవసరమైన సౌకర్యాలు కల్పిస్తున్నారు. శంకర్‌నగర్ ప్రాంతంలోని దాదాపు 500 మంది నిర్వాసితులు షాజాదీ మసీదులో వసతి పొందుతున్నారు. మలక్‌పేట్ సర్కిల్‌లోని మూసానగర్ కమ్యూనిటీ హాల్‌లో 150 మంది వసతి పొందుతున్నారు. దుర్గా నగర్, అంబేద్కర్ నగర్ నిర్వాసితులు (దాదాపు 45 కుటుంబాలు) మూసారాంబాగ్ వంతెనకు సమీపంలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వసతి పొందుతున్నారు. - ఫ్యూచర్ సిటీకి నేడు పునాదిరాయి అంబేద్కర్ నగర్ బస్తీలోనీ ఇళ్లలోకి వరద నీరు రావడంతో జనాలు బయటకు వెళ్లి ఎత్తైన ప్రదేశంలో ఏం చేయాలో తోచని పరిస్థితుల్లో చూస్తున్నారు. కృష్ణనగర్ కమ్యూనిటీ హాల్‌కు 32 మందిని తరలించి ఆహారపదార్థాలు అందిస్తున్నారు. భూలక్ష్మి ఆలయం నుంచి 55 మందిని గోడే-కి-ఖబర్ కమ్యూనిటీహాల్‌కు తరలించారు. నార్సింగి మంచిరేవుల మధ్య సర్వీసు రోడ్డుపై వరద పారింది.

## హైదరాబాద్ కమిషనర్‌గా సజ్జనార్

: ఆయన కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టి కేవలం ఏడాదే పూర్తయింది.. తెలంగాణ సర్కార్ ఆయనను బదిలీ చేస్తూ కీలకమైన హైదరాబాద్ సిటీకి పోలీస్ కమిషనర్‌ను మారుస్తూ ఉత్తర్వులు జారీచేసింది. సీపీ సీవీ.ఆనంద్ స్థానంలో వీసీ సజ్జనార్‌ను నియమించింది. రాష్ట్రంలోనే కీలకమైన హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్‌కు కేవలం 20నెలల్లో ముగ్గురు సీపీలను బదిలీ చేయడం ప్రస్తుతం పోలీసుశాఖలో చర్చనీయాంశమైంది.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 20నెలల్లో కీలకమైన హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనరేట్‌కు ముగ్గురు కమిషనర్లను మార్చింది. ప్రభుత్వం ఏర్పడిన కొత్తలో సాధారణ బదిలీల్లో భాగంగా అప్పటి సీపీ సందీప్ శాండిల్యను బదిలీ చేసి ఆయన స్థానంలో కొత్తకోట శ్రీనివాసరెడ్డిని నియమించారు. గతేడాది సెప్టెంబర్ మొదటివారంలో హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్‌గా సీవీ ఆనంద్‌ను నియమించిన ప్రభుత్వం ఏడాది గడిచిందో లేదో ఆయన స్థానంలో ఆర్టీసీ ఎండీగా ఉన్న సజ్జనార్‌ను హైదరాబాద్ సీపీగా నియమిస్తూ ఉత్తర్వులు జారీచేశారు.

‘కాంగ్రెస్ బాకీకార్డు’ ఉద్యమాన్ని మొదలుపెట్టినట్టు తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక, స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారానికి వచ్చే కాంగ్రెస్ నేతలను బాకీకార్డు చూపించి నిలదీయాలని ప్రజలకు విజ్ఞప్తిచేశారు. రాష్ట్రంలోని ప్రతి ఇంటి తలుపుతట్టి, కాంగ్రెస్ బాకీల బండారాన్ని ప్రజలకు వివరిస్తామని స్పష్టంచేశారు.

## ప్రజల చేతికి.. కాంగ్రెస్ బాకీకార్డు! అధికారం కోసం

కాంగ్రెస్ ఇచ్చిన గ్యారెంటీ కార్డుకు విరుగుడే ఈ ‘బాకీ కార్డు’ అని స్పష్టంచేశారు. తెలంగాణభవన్‌లో శనివారం మాజీ మంత్రులతో కలిసి ‘బాకీ కార్డు’పోస్టర్‌ను కేటీఆర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ చేసిన మోసాలే నేడు ప్రజల చేతిలో పాశు పతాస్త్రాలుగా మారాయని అన్నారు. రాబోయే పంచాయతీ, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఆ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ దోఖాకు బదులు తీర్చుకునే సరైన మోకా ప్రజలకు వచ్చిందని అన్నారు. ఏ వర్గానికి కాంగ్రెస్ ఎంత బకాయి పడ్డదో నిలదీసి నిగ్గదీసి అడగడానికే ఈ బాకీకార్డు ఉద్యమాన్ని ప్రారంభిస్తున్నట్టు చెప్పారు. రాష్ట్రస్థాయి నాయకుల నుంచి గ్రామస్థాయి కార్యకర్తల వరకు ప్రతిఒకరూ ఈ కార్డును ఇంటింటికీ తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. వంద రోజుల్లో హామీలన్నీ అమలు చేస్తామని మోసం చేసిన కాంగ్రెస్‌కు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని కోరారు.మోసపోతే గోస పడతామని ఎన్నికల ముం దు కేసీఆర్ పదేపదే చెప్పారని, ఇవాళ అదే నిజమైందని కేటీఆర్ వాపోయారు. మొదటి క్యాబినెట్ సమావేశంలోనే కాంగ్రెస్ ఇచ్చిన హామీలకు చట్టబద్ధత కల్పిస్తామని రాహుల్‌గాంధీ చెప్పారని కానీ, ఇప్పటివరకు 30కి పైగా క్యాబినెట్ సమావేశాలు జరిగినా ఆ ఊసే లేదని విమర్శించారు. బాండ్ పేపర్లు, ప్రామిసరీ నోట్లపై సంతకాలు పెట్టిన రేవంత్‌రెడ్డి, భట్టివిక్రమార నేడు మాట దాటవేస్తున్నారని మండిపడ్డారు. ఒకవేళ పొరపాటున కాంగ్రెస్‌కు ఓటేస్తే రైతుబంధును కూ‘అన్నదాతల ఓట్లతో గెలిచిన కాంగ్రెస్ ప్రభు త్వం వారిని అడుగడుగునా దగా చేస్తున్నది. ఎకరానికి రూ. 15,000 ఇస్తామన్న హామీ ఏమైం ది? అది బాకీ. రూ. 2 లక్షల రుణమాఫీ ఊసేలేదు, అది బాకీ. వరికి రూ. 500 బోనస్ ఇస్తామని చెప్పి చేతులెత్తేశారు. అది కూడా బాకీనే. ఇక కౌలు రైతులు, రైతు కూలీల కన్నీళ్లను పట్టించుకునే నాథుడే లేడు. వారికి ఇస్తామన్న రూ.15,000, రూ.12,000 ఏ గంగలో కలిపారు? ఇవన్నీ బాకీ కాదా? మా తమ్ముళ్లు, చెల్లెళ్ల ఆశలపై కాంగ్రెస్ నీళ్లు చల్లింది. 2 లక్షల ఉద్యోగాల హామీ బాకీ. నెలకు రూ. 4,000 నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి 22 నెలలుగా ప్రతి నిరుద్యోగికి వేలల్లో బాకీ పడింది. ఈ మోసానికి కాంగ్రెస్ ఏం సమాధానం చెప్తుంది?’ అని కేటీఆర్ ప్రశ్నించారు. ‘మహాలక్ష్మి పథకం పేరుతో ఆడబిడ్డలను ఇంత దారుణంగా మోసం చేసిన ప్రభుత్వం మరొకటి లేదు. నెలకు 2,500 ఇస్తామని చెప్పి, ఈ రోజు వరకు ఒకో మహిళకు దాదాపు 55,000బాకీ పెట్టారు. ఈ ప్రభు త్వం వచ్చాక పెళ్లయిన 8 లక్షల మంది ఆడబిడ్డలకు 8 లక్షల తులాల బంగారం బాకీ.?’ అని కేటీఆర్ మండిపడ్డారు.‘వృద్ధులు, వితంతువుల ఉసురు ఈ ప్రభుత్వానికి తగలకుండా పోదు. నెలకు రూ. ఇస్తామని చెప్పి 22 నెలలుగా ఒకొకరికీ రూ. 44,000 బాకీ పడ్డారు. దివ్యాంగుల 4,000 పెన్షన్ దారుణం. నెలకు రూ. 6,000 ఇస్తామని హామీ ఇచ్చి, కేసీఆర్ పెంచిన రూ. విషయంలో మరీ ఇస్తున్నారు. అంటే ప్రతి నెలా రూ. 2,000 కోత పెడుతూ, ఒకో దివ్యాంగుడికి 4,000 మాత్రమే ఉన్నారు. పేదలకు ఇందిరమ్మ ఇండ్లు బాకీ. తెలంగాణ కోసం కొట్లాడిన రూ. 44,000 బాకీ గజాల స్థలం బాకీ. విద్యార్థినులకు సూటీలు, యువతకు రూ.5 లక్షల విద్యా ఉద్యమకారులకు 250 అన్నలకు రూ. 24,000.. అన్నీ బాకీలే. గృహజ్యోతి పథకం కూడా సరిగా భరోసా కార్డులు, ఆటో అమలు కావడం లేదు. చెప్పుకుంటూ పోతే కాంగ్రెస్ బాకీల చిట్టా చాంతడంత ఉన్నది. ఈ మోసాలను ప్రజల ముందు ఎండగడతాం’ ప్రజల తరఫున గొంతు విప్పుతున్న తమపై కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నదని కేటీఆర్ మండిపడ్డారు. తమపై ఎన్ని అక్రమ కేసులు పెట్టినా, ఎంత వేధించినా భయపడే ప్రసక్తే లేదని స్పష్టంచేశారు. ఓ వైపు న్యాయపరంగా పోరాడుతూనే, మరోవైపు ప్రధాన ప్రతిపక్షంగా ప్రజల తరఫున ప్రభుత్వాన్ని నిలదీస్తామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసేదాకా వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. కాంగ్రెస్ నయవంచనను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లేందుకు తెలుగు, ఉర్దూ, ఇంగ్లిషు భాషల్లో ఈ బాకీ కార్డులను ముద్రించామని, ఈ ప్రచారానికి మీడియా కూడా సహకరించాలని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు.చీఫ్ మినిస్టర్ రేవంత్‌రెడ్డి కటింగ్ మాస్టర్ అయ్యారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. బీఆర్‌ఎస్ ప్రారంభించిన పనులు, ప్రాజెక్టులు, భవనాలకు రిబ్బన్ కటింగ్ చేస్తూ, కేసీఆర్ అమలు చేసిన పథకాలకు కటింగ్ (కోత) పెడుతున్నారని, అయితే రిబ్బన్‌కటింగ్ లేదంటే సంక్షేమ పథకాలకు కటింగ్ అని ఎద్దేవా చేశారు. ‘అభయహస్తం అన్నరు, బాండ్ పేపర్లు పంచారు. ఇది అభయహస్తం కాదు. అచేతన హస్తం అని ప్రజలకు అర్థమైంది. ఆనాడు గాంధీ టోపీలు పెట్టి, ఇంటింటికీ గ్యారెంటీ కార్డులు పంచారు. గ్యారెంటీ కార్డు గాసిప్ కార్డు అయిపోయింది. వంద రోజుల్లోనే అమలు చేస్తాం.. అసెంబ్లీలో చట్టబద్ధత తెస్తాం అన్నారు. రేవంత్ మాటలు ప్రజలు నమ్మరని గాంధీలతో ప్రచారం చేయించారు. ఆ గాంధీలు ఈ రోజు హైదరాబాద్‌కు రాని పరిస్థితి. ఎకడ నిలదీస్తారో అని వారికి భయం. రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ ఎందుకు ముఖం చాటేస్తున్నారు. మీ ముఖ్యమంత్రి అమలు చేయడం లేదు. ఎందుకు ప్రశ్నించడం లేదు’ అని నిలదీశారు. తెలంగాణలోని అన్ని వర్గాలను రేవంత్‌రెడ్డి సర్కారు మోసం చేసిందని, అందుకే ప్రధాన ప్రతిపక్షంగా ఈ ప్రభుత్వాన్ని నిలదీయడంలో భాగంగా బాకీ కార్డు విడుదల చేశామని చెప్పారు. కాంగ్రెస్ మెడలు వంచేందుకే బాకీకార్డు ఉద్యమాన్ని ప్రతి ఇంటికీ తీసుకెళ్తామని చెప్పారు.

వ్యక్తులనే కాదు తన మాయమాటలతో రాష్ట్రం మొత్తాన్ని కాంగ్రెస్ మోసం చేసిందని శాసన మండలిలో ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి విమర్శించారు. గ్యారెంటీల పేరుతో రాష్ట్రంలో చేసిన మోసం దేశంలో మరెవ్వరూ చేసి ఉండరని చెప్పారు రాష్ట్రానికి సీఎంగా ఉన్నారని విమర్శించారు. ప్రజలకు కాంగ్రెస్ మోసాలు అర్థం అయ్యాయని, హస్తం పార్టీకి గుణపాఠం చెప్పే అవకాశం కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారని చెప్పారు.కేసీఆర్ ప్రభుత్వాన్ని ఎలాగైనా దించాలని ఆరు గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ పార్టీ అలవికాని హామీలు ఇచ్చిందని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ విమర్శించారు. అలీబాబా 40 దొంగల్లా కాంగ్రెస్ నేతలు ప్రజలను మోసం చేశారని అన్నారు. కేసీఆర్ హయాంలో తెలంగాణ సస్యశామలంగా మారిందని, ఎవరూ ఊహించని పథకాలు కేసీఆర్ తెచ్చారని గుర్తుచేశారు. ఈ ప్రభుత్వం హైడ్రా భూతాన్ని పేదలపై వదిలిందని అన్నారు. కాంగ్రెస్‌కు స్థానిక ఎన్నికల్లో ఓటేస్తే ఉన్న పథకాలు కూడా ఊడుతాయని హెచ్చరించారు. కాంగ్రెస్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.మోసానికి ప్రతిరూపం కాంగ్రెస్ అని మాజీ డిప్యూటీ సీఎం మహమూద్ అలీ విమర్శించారు. ఈ ప్రభుత్వం నుంచి ఎప్పుడు విముక్తి లభిస్తుందోనని ప్రజలు ఎదురు చూస్తున్నారని, కాంగ్రెస్ మళ్లీ గెలిచే పరిస్థితి లేదని తెలిపారు. మైనారిటీలకు కాంగ్రెస్ మంత్రివర్గంలో చోటే దకలేదని, మైనారిటీలు కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలతో ప్రజలకు ఇప్పటివరకు ఎంత మొత్తం బాకీ ఉన్నదో, హామీల వైఫల్యంతో ప్రజలకు ఎంత బాకీ పడిందో బాకీ కార్డుల్లో వివరించినట్టు చెప్పారు.

## సర్కారుది నేరపూరిత నిర్లక్ష్యం!

‘రేవంత్‌రెడ్డీ..బురద రాజకీయాలు మానుకో.. వరద బాధితులను ఆదుకో..’ అంటూ మాజీ మంత్రి హరీశ్‌రావు ఫైర్ అ య్యారు. కాంగ్రెస్ నిర్లక్ష్యపు పాలన వల్లే హైదరాబాద్ జల దిగ్బంధమైందని శనివారం ఎక్స్ వేదికగా మండిపడ్డారు. రాష్ట్రంలో తీవ్ర స్థాయి లో వర్షాలు ఉంటాయని వెదర్ రిపోర్ట్ వచ్చి నా, వాతావరణ శాఖ హెచ్చరించినా ప్రభు త్వం మొద్దునిద్ర వీడకపోవడం నిర్లక్ష్యానికి నిదర్శనం కాదా? అని దుయ్యబట్టారు. ఎలాంటి ముందస్తు చర్యలకు ఉపక్రమించపోవడం దుర్మార్గమని, ఇది క్రిమినల్ నెగ్లిజెన్స్ అని నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వల్లే హైదరాబాద్ జల దిగ్బంధంలో చిక్కుకున్నదని మండిపడ్డారు. ప్రభు త్వ పట్టింపులేని తనం వల్ల ఎంజీబీఎస్‌లో ప్రయాణికులు వరద నీటిలో చికుకోవాల్సిన దుస్థితి దాపురించిందని ఆగ్రహం వ్యక్తంచేశారు.

## ఉగ్రవాదాన్ని కీర్తించడమే మీ పని.. ఐరాసలో పాక్‌ను ఏకిపారేసిన భారత్

ఐక్యరాజ్యసమితి వేదికగా పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ చేసిన వ్యాఖ్యలపై భారత్ తీవ్రస్థాయిలో మండిపడింది. పాక్ ప్రధాని ప్రసంగం ఓ ‘అసంబద్ధమైన నాటకం’ అని, ఉగ్రవాదాన్ని కీర్తించడం వారి విదేశాంగ విధానంలో భాగమని భారత్ ఘాటుగా బదులిచ్చింది.శనివారం ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ కశ్మీర్ అంశాన్ని, సింధు జలాల ఒప్పందాన్ని ప్రస్తావించారు. కశ్మీర్ ప్రజల స్వీయ నిర్ణయాధికారానికి తమ మద్దతు ఉంటుందని, ఐరాస ఆధ్వర్యంలో నిష్పాక్షిక ప్రజాభిప్రాయ సేకరణ జరగాలని ఆయన డిమాండ్ చేశారు. సింధు జలాల ఒప్పందాన్ని భారత్ ఉల్లంఘించడం యుద్ధ చర్యతో సమానమని హెచ్చరించారు.పాక్ ప్రధాని ప్రసంగం అనంతరం భారత్ తన ‘రైట్ ఆఫ్ రిప్లై’ హక్కును వినియోగించుకుంది. భారత దౌత్యవేత్త పెటల్ గహ్లోట్ మాట్లాడుతూ పాక్ వాదనలను తీవ్రంగా తిప్పికొట్టారు.

సత్యమేవ జయతే



## వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజి 110వ జయంతి వేడుకలు...



సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా...వికారాబాద్ : తెలంగాణా ఉద్యమ కారుడు, స్వాతంత్ర్య సమరయోధుడు ఆచార్య శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజి 110వ జయంతిని ఘనంగా నిర్వహించారు. వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శనివారం జరిగిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సమస్థలు) సుదీర్, అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి, డీఆర్ఓ మంగీలాల్ గార్లు బాపూజి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ సుదీర్ మాట్లాడుతూ, స్వాతంత్ర్య ఉద్యమంలోనూ, తెలంగాణా రాష్ట్ర సాధనలోనూ కొండా లక్ష్మణ్ బాపూజి కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. 1969 తొలి దశ ఉద్యమంలోనే మంత్రి పదవికి రాజీనామా చేసి తెలంగాణ సాధనకు అండగా నిలిచిన మహనీయుడు అని కొనియాడారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికై తన ఆస్తులన్నీ దానం చేసిన త్యాగశీలి అని, ఆయన సేవలు ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని అన్నారు.జయంతి వేడుకల్లో బీసీ సంక్షేమ అధికారి మాధవ రెడ్డి, డీటిడిఓ కమలాకర్ రెడ్డి, మత్స్య శాఖ అధికారి వెంకయ్య, పంచాయతీ రాజ్ ఈఈ ఉమేష్ కుమార్, డీపీఆర్ఓ చెన్నమ్మ, శిశు సంక్షేమ అధికారి కృష్ణవేణి, జిల్లా అధికారులు, కలెక్టర్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## గాజులరామారంలో స్వస్త్ నారీ సశక్త్ పరివార్ మెడికల్ క్యాంప్



కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 27, సత్యమేవ జయతే ప్రతినిధి:- నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు దేశ ఆరోగ్య ముఖచిత్రం మార్చే దిశగా స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ పేరుతో దేశవ్యాప్తంగా వైద్య ఆరోగ్య క్యాంపులు నిర్వహించడం జరుగుతుంది. ఈ నేపథ్యంలో గాజులరామారం డివిజన్లోని శివపురం కాలనీ లో మెడికల్ హెల్త్ సెంటర్ లో మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కార్పొరేటర్ రావుల శేషగిరి, లీగల్ కన్వీనర్ శివానంద్, అధ్యక్షులు సాయినాథ్, కార్యదర్శి జ్ఞానేశ్వర్, మహిళా మోర్చా అధ్యక్షురాలు రేవతి సింగ్ ఠాకూర్,శ్రీనివాస్,రేవతి, బిజెపి సీనియర్ నాయకులు శ్రీధర్ బండారి, శివ సాయి హిల్స్ కాలనీ ప్రెసిడెంట్ ప్రసాద్, మహేష్ ,మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చక్రధర్, క్యాప్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శిరీష, రఘునాథ్, నర్సింగ్ ఆఫీసర్స్, ఫార్మసిస్ట్, ల్యాబ్ టెక్నీషియన్స్, ఏఎన్ఎంస్, ఆశా వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ ఆర్ ఆర్, రేడియల్ రింగ్ రోడ్డులో పేదల భూములు తీసుకోవద్దు. 2013 భూ నిర్వాసితుల చట్టం అమలు చెయ్యాలి. పాత అల్మెంట్ అమలు చెయ్యాలి..



సత్యమే వ జయతే వికారాబాద్ జిల్లా... శనివారం వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ గారికి మెమొరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్ మాట్లాడుతూ.....ఆర్ ఆర్ ఆర్ రేడియల్ రింగ్ రోడ్ లో పేద రైతులు పంట భూములు కోల్పోతున్నారు. 2013 భూ నిర్వాసితుల చట్టం ప్రకారం రైతుల అభిప్రాయాలు లేకుండా భూములు తీసుకోవాడం చట్టరీత్యా నేరం, వెంటనే ఆపాలని ప్రభుత్వనికి డిమాండ్ చేస్తున్నాము. వికారాబాద్ జిల్లాలో 4మండలాలు, 23గ్రామాలలో వెయ్యికి పైగా ఎకరాలలో పేదరైతులు ఏడాదికి 3పంటలు పండించే వ్యవసాయ భూములు తీసుకోవద్దని,పాత అల్మెంట్ అమలు చేయాలని ప్రభుత్వానికి భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు వికారాబాద్ జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుంది.

వికారాబాద్ జిల్లాలోని 4మండలలో 23గ్రామాలలో ఏడాదికి ఈ వ్యవసాయ భూములలో 3పంటలు పండిస్తున్నాం. కూరగాయలు, పువ్వులు, వరి, జొన్న, మక్కజొన్న, వేరుసెనగ, కంది, పత్తి, పెసర,చిరు ధాన్యాలు, పండ్ల తోటలు కూరగాయలు పండిస్తున్నాము. ఇలాంటి పంట సాగు భూములు ప్రాజెక్టుల పేరుతో రైతుల నుంచి 80శాతం అనుమతి లేనిది, బలవంతపు భూ సేకరణ చెయ్యవద్దు. 70శాతం వ్యవసాయనికి యోగ్యం కానీ భూములు తీసుకోవాలి.

2013 భూ సేకరణ చట్టం ప్రకారం ప్రాజెక్టులకోసం కానీ, ప్రభుత్వ ఇతర అభివృద్ధి అవసరాలకోసం వ్యవసాయానికి 80శాతం యోగ్యంకని ప్రభుత్వ, ప్రైవేటు భూములు తీసుకోవాలి. ఆర్ ఆర్ ఆర్ రేడియల్ రింగ్ రోడ్ కోసం పాత అల్మెంట్ ప్రకారం తీసుకోవాలి.

వ్యవసాయనికి యోగ్యం కానీ భూములలో ను%శీ%డి లేదా భూస్వాముల భూములో నుండి రింగు రోడ్లు వేయాండి. అర ఎకరం, 2, ఎకరాలు, 3ఎకరాలు ఉన్న మా భూములోనుండి రోడ్ వెయ్యవద్దు. లేదా ఇప్పుడున్న ఆర్ బి పాత రోడ్ షాద్ నగర్ నుండి పరిగి, నస్కల్, వికారాబాద్, సదాశివపేటలో ఉన్న ఔటర్ రింగ్ రోడ్ లో ఆర్ ఆర్ ఆర్ కలపండి బాగుంటుంది.

ఆర్ ఆర్ ఆర్ ఏరియల్ రింగ్ రోడ్ ఇలానే 23గ్రామాల పంటపోలలో నుండి రోడ్ తీసుకపోతాము రైతుల బాధలు గోడు పట్టించు కొనీచో, అంటే రైతులందరము ఏకమై మా భూములోనుండి ఆర్ ఆర్ ఆర్ పోకుండా పెద్ద ఎత్తున ఈ ప్రాజెక్టును అడ్డుకుంటామని ప్రభుత్వానికి తెలియచేస్తున్నాం. జైజావన్ జై కిసాన్ దేశానికి అన్నం పెట్టే రైతన్నను ఆదుకోవాలిలిఏదేడిసిన వ్యవసాయం రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదు ముందుకు పోదన్నారుఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రామకృష్ణ సత్యనారాయణ నాయకులు రమేష్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

### వరదలో చిక్కుకున్న 6 ఇండ్లు 13 కుటుంబాలు, 30 మంది ప్రాణాలను

# కాపాడిన అధికారుల బృందం









**సత్యమేవ జయతే- కొండాపూర్** సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం పరిధిలోని తొగరుపల్లి గ్రామంలో గత మూడు రోజుల కురుస్తున్న భారీ వర్షాలకు మల్కాపూర్ పెద్ద చెరువు తొగరుపల్లి గ్రామం వద్ద భారీగా అలుగు వెళ్లడంతో భారీ వరద అద్భుతంగా ప్రవహిస్తుండడంతో పెద్ద చెరువు కట్ట కింద అలుగు కింద ఉన్న ఆరు ఇండ్లలో నివాసం ఉంటున్న 13 కుటుంబాలు 30 మంది ఆ వరదలో శుక్రవారం రాత్రి నుండి చిక్కుకపోవడంతో కరెంటు కూడా లేకుండా తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని బిక్కుబిక్కుమంటూ రాత్రంతా కంటికి కునికే లేక కాపాడండి అని అరుస్తూ 13 ఎస్టీ కుటుంబాలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. తొగరుపల్లి గ్రామంలోని టిఆర్ఎస్ నాయకులు ఎర్రోళ్ల రవి, పంచాయతీ సెక్రటరీ నరసమ్మ కొండాపూర్ మండల తాసిల్దార్ బి .అశోక్, కొండపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కే.సోమేశ్వరి గారికి ఈ సమాచారం తెలుపగా వెంటనే వారి స్పందించి శనివారం ఉదయం నుంచే రెస్కూ టీం ను పిలిపించి రెస్కూ ఆపరేషన్ నిర్వహించి ఆ 30 మంది ప్రాణాలను కాపాడారు. ఈ సంఘటన తెలిసిన టీజీఐసీ చైర్మన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి కూడా ఈ రెస్కు ఆపరేషన్లో పాల్గొన్నారు. ఎలాంటి సమయంలోనైనా తమ ప్రభుత్వం ప్రజలకు అందుబాటులో ఉంటుందని ఈ సందర్భంగా ఆమె తెలిపారు వర్షాలు పడుతున్నప్పుడు ఎవరు కూడా బయటికి వెళ్ళకూడదని లోతట్టు ప్రాంతాల్లో ఉన్నవారు ఆ ప్రాంతం నుంచి బయటికి వెళ్లాలని ఆమె తెలిపారు. రెండు రోజులుగా గ్రామానికి విద్యుత్ సరఫరా నిలిచిపోయినట్లు బాధితులు తెలిపారు.చెరువు ఉధృతంగా ప్రవహించడంతో పరిసర ప్రాంతాల వారు అలర్ట్ గా ఉండాలని సూచించారు అధికారులు ఎప్పటికప్పుడు సహాయక చర్యల్లో పాల్గొనాలని చెప్పారు

# సంగారెడ్డి అంటే జగ్గారెడ్డి - జగ్గారెడ్డి అంటే సంగారెడ్డి



సత్యమేవ జయతే - సంగారెడ్డి సంగారెడ్డి : సంగారెడ్డి రాజకీయ చరిత్రలో జగ్గారెడ్డి గారి పేరు ఒక విశిష్టమైన స్థానాన్ని సంపాదించింది. సాధారణ కుటుంబం నుంచి ఎదిగి, ప్రజాసేవను ఏకైక ధ్యేయంగా తీసుకొని, తన రాజకీయ ప్రస్థానాన్ని సాగించిన ఆయన, ఈరోజు సంగారెడ్డి జిల్లాలో ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేసుకున్నారు.“సంగారెడ్డి అంటే జగ్గారెడ్డి %-% జగ్గారెడ్డి అంటే సంగారెడ్డి” అని ప్రజలు గర్వంగా చెప్పుకోవడం ఆయన సేవాస్ఫూర్తికి నిదర్శనం.

**– ప్రజలతో అనుబంధం**

జగ్గారెడ్డి గారు రాజకీయ నాయకుడే కాదు, ఒక మంచి మానవతావాది. ప్రజలు ఎటువంటి సమస్యతో ఆయనను సంప్రదించినా, ఎప్పుడూ అందుబాటులో ఉండే నాయకుడిగా ఆయన గుర్తింపు పొందారు. సాధారణ కార్యకర్తల నుంచి రైతులు, కార్మికులు, మహిళలు, యువత %-% ప్రతి ఒక్కరితోనూ ఆయనకు ఆత్మీయ సంబంధం ఉంది.

**– అభివృద్ధి పట్ల పట్టుదల**

సంగారెడ్డి అభివృద్ధి కోసం జగ్గారెడ్డి చేసిన కృషి ప్రత్యేకంగా చెప్పుకోదగినది. రహదారులు, విద్య, ఆరోగ్యం, తాగునీరు, ఉపాధి %-% ప్రతి రంగంలోనూ ఆయన ప్రాధాన్యత ఇచ్చారు. సంగారెడ్డిని ఒక మోడల్ కాన్స్టిట్యువెన్సీగా తీర్చిదిద్దాలని ఆయన ఎల్లప్పుడూ కలగంటారు.

**– ప్రజా విశ్వాసానికి ప్రతీక**

ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే కనిపించే నాయకుడు కాదు జగ్గారెడ్డి. ప్రజల కష్టసుఖాల్లో ఎప్పటికీ పక్కన నిలబడే నాయకుడిగా ఆయన గుర్తింపు సంపాదించారు. అందుకే ప్రజలు ఆయన పేరును తమ ఊరి పేరుతో మిళితం చేసి గర్వంగా నినదిస్తున్నారు:

**– “సంగారెడ్డి అంటే జగ్గారెడ్డి %-% జగ్గారెడ్డి అంటే సంగారెడ్డి”**

ఈ నినాదం కేవలం ఒక రాజకీయ నినాదం మాత్రమే కాదు, ప్రజలు చూపుతున్న విశ్వాసానికి ప్రతిబింబం. జగ్గారెడ్డి గారు సంగారెడ్డి ప్రజల గుండెల్లో నిలిచే పేరు, భవిష్యత్తు తరాలకు ప్రేరణగా నిలిచే నాయకుడు.

## బీసీ రిజర్వేషన్ల జీవోపై తెలంగాణ హైకోర్టు కీలక వ్యాఖ్యలు

సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : బీసీ రిజర్వేషన్ల పిటిషన్లపై విచారణ సందర్భంగా తెలంగాణ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. రిజర్వేషన్ల జీవోపై దాఖలైన పిటిషన్‌పై హైకోర్టు శనివారం విచారించింది. రిజర్వేషన్ల జీవోను కొట్టివేయాలని మాధవరెడ్డి పిటిషన్ వేసిన విషయం తెలిసిందే. పిటిషన్‌పై జస్టిస్ అభినందన్, జస్టిస్ విజయ్‌సేన్‌రెడ్డి ధర్మాసనం విచారణ చేపట్టింది. బీసీలకు 42శాతం రిజర్వేషన్ల జీవోను సవాల్ చేస్తూ పిటిషన్ వేసిన మాధవరెడ్డి.. బీసీ రిజర్వేషన్లను 27శాతం నుంచి 42శాతానికి పెంచారని ఆరోపించారు. మొత్తం రిజర్వేషన్ల పరిమితి 60శాతం దాటిందని.. రాజ్యాంగంలో 50శాతం రిజర్వేషన్లు దాటకూడదనే నిబంధన ఉందని పిటిషనర్ ప్రస్తావించారు. ఈ సందర్భంగా బీసీ రిజర్వేషన్ల జీవోను గెజిట్ చేశారా? అని కోర్టు ప్రశ్నించింది.

హైకోర్టు ప్రశ్నకు స్పష్టమైన సమాధానాన్ని పిటిషనర్ తరఫు న్యాయవాది ఇవ్వలేదు. దాంతో గెజిట్ చేయకముందే హైకోర్టును ఎందుకు ఆశ్రయించారని కోర్టు ప్రశ్నించింది. బీసీల రిజర్వేషన్ల జీవో గెజిట్ కాకపోవచ్చని హైకోర్టుకు తెలిపిన ఏజీ సుదర్శన్‌రెడ్డి. పంచాయతీరాజ్ చట్టం ప్రకారం రిజర్వేషన్లు 50శాతం మాత్రమే ఉండాలని పిటిషనర్ తరఫు న్యాయవాది తెలిపారు. నూతన జీవో



వల్ల రిజర్వేషన్ పరిమితి 67శాతానికి చేరిందని.. బీసీ రిజర్వేషన్లు 35శాతం పెంచుతూ 2018లో జీవో ఇచ్చారన్నారు. 2018లో ఇచ్చిన జీవోను హైకోర్టు డివిజన్ బెంచ్ కొట్టివేసిందని తెలుపగా.. తమిళనాడులో రిజర్వేషన్లు 69శాతానికి పెంచారు కదా? అని హైకోర్టు ప్రశ్నించింది. తొమ్మిదో షెడ్యూల్‌లో పెట్టి రిజర్వేషన్ పెంచారని చెప్పిన పిటిషన్ తరఫున న్యాయవాది కోర్టుకు తెలిపారు. ప్రస్తుతం అది సుప్రీంకోర్టులో విచారణలో ఉందని పిటిషనర్ తెలిపారు. పంచాయతీరాజ్ చట్టంలోని 285ఏని సవరిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేశారని.. అసెంబ్లీ తీర్మానం ప్రస్తుతం గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉందన్నారు. గవర్నర్ దగ్గర బీసీ బిల్లు పెండింగ్‌లో ఉండగా.. జీవో విడుదల చేసి ముందుకు పోతాం అంటే ఎలా? అని నిలదీసింది.

గవర్నర్ దగ్గర బిల్లు పెండింగ్‌లో ఉన్నప్పుడు జీవో విడుదల చేయడం సరికాదని.. రిజర్వేషన్లు 50శాతం మించకుండా ఉండాలి అనే నిబంధన ఉంది కదా! అని ప్రశ్నించింది. రిజర్వేషన్లపై అడ్వకేట్ జనరల్‌ను అనేక ప్రశ్నలు వేసిన హైకోర్టు దసరా సెలవుల తర్వాత ఈ మ్యాటర్ వినాలని హైకోర్టును అడ్వకేట్ జనరల్ కోరగా.. అప్పటి వరకు ఎన్నికల నోటిఫికేషన్ ఇవ్వమని చెప్తే మ్యాటర్ మీరు చెప్పినప్పుడు వింటామని బెంచ్ తెలిపింది. ప్రభుత్వాన్ని అడిగి సమాధానం చెబుతామని ఏజీ పేర్కొన్నారు. స్థానిక ఎన్నికలపై ఎస్ఈసీ తరఫు న్యాయవాదిని హైకోర్టు అక్టోబర్ 6 వరకు ఎన్నికల నోటిఫికేషన్ ఇవ్వకుండా ఉంటారా? అని ధర్మాసనం ప్రశ్నించింది. బీసీల రిజర్వేషన్లపై చట్ట ప్రకారమే ముందుకెళ్లాలని.. ఈ మేరకు విచారణ అక్టోబర్ 8వ తేదీకి వాయిదా వేసిన డివిజన్ బెంచ్ వాయిదా వేసింది. ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చినా మెరిట్ ఆధారంగా పిటిషన్‌ను విచారిస్తామని కోర్టు స్పష్టం చేసింది.

సత్యమేవ జయతే

ఆదివారం 28 సెప్టెంబర్ 2025

## మర్పల్లి మండలంలో పంట నష్టాన్ని పరిశీలించిన వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్...



సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా..వికారాబాద్ జిల్లా మర్పల్లి మండలం రావులపల్లి గ్రామంలో భారీ వర్షాల ప్రభావాన్ని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ స్వయంగా పర్యటించారు.గ్రామంలో నీటమునిగిన పత్తి, కంది వంటి పంటలను ఆయన కాలినడకన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో పంటలు ముంపుకు గురై రైతులు తీవ్ర నష్టాన్ని చవిచూస్తున్నారని తెలిపారు. భారీ వర్షాలు, వరదల కారణంగా రవాణా వ్యవస్థ దెబ్బతిని, రోడ్లు ధ్వంసమై, కల్వర్టులు కొట్టుకుపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అదేవిధంగా, వరదల కారణంగా మిషన్ భగీరథ పైపులు కొట్టుకుపోవడం వల్ల గ్రామాల్లో తాగునీటి సమస్యలు, విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్లు దెబ్బతినడంతో గ్రామాలు చీకటిలో మగ్గుతున్నాయని వివరించారు. అనేక ఇళ్లు శిథిలావస్థకు చేరి, కొన్నింటిలో వరద నీరు చేరి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

ఈ సందర్భంగా మెతుకు ఆనంద్ మాట్లాడుతూనష్టపోయిన ప్రతి రైతుకు ఎకరానికి రూ.25,000 పంట నష్టపరిహారం ప్రభుత్వం చెల్లించాలి.కాంగ్రెస్ ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించడంలో జాప్యం చేస్తే రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

గౌరవ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తక్షణమే ముంపు ప్రభావిత గ్రామాలను పర్యటించి, రవాణా, విద్యుత్, తాగునీటి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

☞ వర్షాల కారణంగా రైతులు, గ్రామస్తులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఆయన కోరారు..

## భగత్ సింగ్ స్ఫూర్తితో విద్యార్థులు ఉద్యమించాలి.

## డ్రగ్స్ గంజాయి వ్యతిరేక సమాజాన్ని నిర్మిద్దాం.

## ఎస్ ఎఫ్ ఐ వికారాబాద్ జిల్లా కార్యదర్శి అక్బర్..




సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా..వికారాబాద్ నియోజకవర్గం : - వికారాబాద్ లో షాహిద్ భగత్ సింగ్ గారి 118 వ జయంతి సందర్భంగా భగత్ సింగ్ గారి చిత్రపటానికి ఎస్ ఫ్ ఐ వికారాబాద్ జిల్లా కార్యదర్శి అక్బర్. పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భగత్ సింగ్ 1907 సెప్టెంబర్ 27న జన్మించారనీ అన్నారు స్వాతంత్ర్య సమరయోధుడు, సోషలిస్ట్ విప్లవకారుడు. బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా పోరాడారు. లాహోర్ కుట్ర కేసులో భాగంగా అసెంబ్లీలో బాంబు విసిరి, మూరు□లను రంజింప చేయాలి అనే నినాదంతో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా యువకులను ఏకం చేస్తూ 23 మార్చి 1931న పోరాడి దేశం కోసం ప్రాణాలర్పించిన గొప్ప యోధుడు . "ఇన్క్విలాబ్ జిందాబాద్" (విప్లవం వర్ధిల్లాలి) అనే నినాదంతో పోరాటం చేశారు, భగత్ సింగ్ వాదులకు వ్యతిరేకంగా కూడా వై ఆమ్ ఆన్ అతిస్ట్ గ్రంథాన్ని కూడా రాశారు ,ఆయన ధైర్యం, దేశభక్తి యువకులు ప్రేరణగా తీసుకొని ఆయన స్ఫూర్తితో విద్యార్థులు తమ ప్రాథమిక హక్కు అయినా విద్యా కోసం పోరాడాలని అన్నారు, ఇప్పుడు ఉన్న ప్రభుత్వాలు వాళ్ల స్వార్థ రాజకీయాల కోసం నూతన విద్యా విధానాన్ని తీసుకువచ్చి విద్యారంగం పైన బలవంతంగా రుద్దుతుందని అన్నారు విద్యార్థులు ఈ యొక్క విద్యా విధానాన్ని వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు అదేవిధంగా విద్యార్థులు చదువుకునే దశలో భగత్ సింగ్ భగత్ సింగ్ లాగా సంకల్పంతో విద్యారంగంలో ముందుకు వెళ్లాలని అన్నారు అదేవిధంగా యువత భగత్ సింగ్ గారి ఆశయాలతో ముందుకు సాగాలి మాదకద్రవ్యాల పై వ్యతిరేకంగా పోరాడాలి అని అన్నారు ఈ సమాజాన్ని డ్రగ్స్ వ్యతిరేక సమాజాన్నిగా తీర్చిదిద్దే బాధ్యత ఈ యువత పైన ఉందని వారన్నారు కాబట్టి డ్రగ్స్ నిర్మూలన చేసే కర్తవ్యాన్ని భగత్ సింగ్ తెగువతో యువత తీసుకొని చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో అమీర్, సాజిదె, తేజ, ,తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీం కోర్టు సిజెపై అనుచిత వ్యాఖ్యలు చేసిన అడ్వకేట్ ల పై చర్యలు తీసుకోవాలి.

## ఎకేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య



సత్యమేవ- జయతే వికారాబాద్ 78 ఏళ్ల స్వాతంత్రం తర్వాత ఒక దళితుడు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఎదిగిన తీరును జీర్ణించుకోలేని అగ్రకుల దురహంకారపు అడ్వకేట్లు సిద్దిపేటకు చెందిన మురళీమోహన్ రావు ప్రొద్దుటూరు శ్రీకాంత్ లు అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) వికారాబాద్ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని, తక్షణమే వారిద్దరి పై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం ప్రకారం తక్షణమే అరెస్ట్ చేయాలని కోరారు బార్ కౌన్సిల్ నుండి న్యాయవాదుల లైసెన్స్ ను రద్దు చేయాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య డిమాండ్ చేశారు.

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ ని కనకపు సింహాసనమున శునకంను కూర్చుండబెట్టి అంటూ అహంకారము పోస్ట్ ను వాట్స్ అప్ లో పోస్ట్ చేస్తూ దాని క్రింద మరొకరు దానిని సమర్థిస్తూ వెనకటి ఊరు శునకాలు మలము తినేవి వెనుకటి శునకాలు మళ్ళీ వస్తాయి అనుకోలేదు ప్రస్తుతం ఢిల్లీలో ఒకటి లభ్యం అయింది అంటూ మురళి మోహన్ రావు అడ్వకేట్ పెట్టారని చెప్పారు. ఢిల్లీ సుప్రీమ్ కోర్టు సింహాసనం పై కూడా శునకం ఉన్నట్లు అహంకారపు వ్యాఖ్యలు చేశారని చెప్పారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి కూడా అవమానమేనాలేన? అతడు దళితుడిగా పుట్టడమే నేరమా? అంటూ ప్రశ్నించారు.తక్షణమే ఆ ఇద్దరు అడ్వకెట్ల పై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## నష్ట పోయిన పంట పొలాల ను చూసి రైతుల తో మాట్లాడిన వికారాబాద్ బీజేపీ జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి..

సత్య మే వ జయతే- వికారాబాద్ శనివారం వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల పరిధిలోని దామస్తపూర్ గ్రామంలో భారీ వర్షాలతో పంట నష్టం జరిగిన పొలాలను, బిజెపి జిల్లా అధ్యక్షులు, డాక్టర్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో, భారీ వర్షాలతో నష్టపోయిన పంట పొలాలను సందర్శించడం జరిగింది, పంట నష్టపోయిన రైతులతో మాట్లాడి, వారికి జరిగిన నష్టాన్ని, అధికారుల దృష్టికి తీసుకెళ్తామని చెప్పడంజరిగింది. తక్షణ సహాయంకింద ఎకరం కు 50,000 చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వనికి డిమాండ్ చేశారు.సందర్శించిన వారిలో బిజెపి,జిల్లా సెక్రటరీ ఎర్రొల్ల లక్ష్మయ్యజిల్లా మిడియ కన్వీనర్ టి. మోహన్ రెడ్డీ

జిల్లా బిజెపి జెడ్పిటిసి మండల ఇన్చార్జి, యాదవ రెడ్డి, బలరాం గౌడ్ సీనియర్ నాయకుడు, మాజీ జెడ్పిటిసి జంగం జైపాల్, జి రవీందర్ రెడ్డిజి ,సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు...



## భారీ వర్షానికి కొట్టుకుపోయిన రోడ్డు... పరిశీలించిన సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్







సత్యమేవ జయతే- కొండాపూర్ కొండాపూర్ మండలం సైదాపూర్ గ్రామ శివారులో భారీ వరద ఉద్రిక్తతకు రహదారి కొట్టుకుపోయింది... సదాశివపేట, టేకులపల్లి, అనంతసాగర్ మోమిన్ పేట్ వైపు రాకపోకలు నిలిచాయి. విషయం తెలుసుకున్న సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ గారు సైదాపూర్ శివారులోని రహదారి స్థానిక నాయకులతో కలసి ప్రస్తుత పరిస్థిని పరిశీలించారు.

యుద్ధ ప్రాతిపదికన కొట్టుకుపోయిన రోడ్డు మరమ్మతులు చేయాలి... కొండాపూర్ మండల తహసిల్దార్ అశోక్ కు ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆదేశించారు .

సైదాపూర్ పరిసర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ కోరారు.

వాతావరణ శాఖ తీవ్ర వర్షాలు ఉంటాయని హెచ్చరించిన ప్రభుత్వం అప్రమత్తంగా లేదు...ప్రభుత్వం ముందు చూపుతో వ్యవహరించాలని తెలిపారు.

నిర్లక్ష్యం చేయకుండా, సైదాపూర్ గ్రామ శివారులో కొట్టుకుపోయిన రోడ్డును ప్రజలను ఇబ్బందులు లేకుండా వెంటనే రోడ్డు పనులు ప్రారంభించాలి .

౦40 ఎకరాల్లో పంట నష్టం. ఎమ్మెల్యే ను కలసిన రైతులు.

సైదాపూర్ గ్రామ శివారులోని రోడ్డు కొట్టుకుపోవడంతో చుట్టుపక్కల ఉన్న 40 ఎకరాలు వరి ,పత్తి పంటలు నష్టపోయాయని ఎమ్మెల్యే దృష్టికీ తీసుకొచ్చారు.

భారీ వర్షాలతో 40 ఎకరాల్లో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ డిమాండ్ చేశారు.

రైతుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం విడాలని ప్రభుత్వానికి హితవు పలికారు.

తక్షణమే పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సంబంధిత అధికారులకు ఆదేశించారు.

పంట నష్టపోయిన రైతులు ఆత్మవిశ్వాసం కోల్పోకుండా ధైర్యంగా ముందుకు సాగాలని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ వారికి ధైర్యాన్ని చెప్పారు.

## హైకోర్టు జడ్జి నామవరపు రాజేశ్వరరావు ( పోర్ట్ఫోలియో జడ్జి వికారాబాద్ యూనిట్ )

## స్వాగతం పలికి వినతి పత్రం అందజేసిన వికారాబాద్ జిల్లా న్యాయవాదుల సంఘం అధ్యక్షులు నూలి బసవరాజు...





జస్టిస్ రాజేశ్వరరావు మర్యాద పూర్వకంగా శనివారం మధ్యాహ్నం 12 గంటలకి హరిత రిసార్ట్ అనంతగిరి లో గాడ్ ఆఫ్ హానర్ తో స్వాగతం పలికి పూల బొక్కే ఇచ్చి రిసీవ్ చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా న్యాయవాదుల సంఘం అధ్యక్షులు నూలి బసవరాజు మరియు అసోసియేషన్ సభ్యులు, వికారాబాద్ జిల్లా కేంద్రంలో అదనపు సీనియర్ సివిల్ కోర్టు మరియు జూనియర్ సివిల్ కోర్టు, మరియు నూతనంగా శాంక్షన్ అయినటువంటి బిల్డింగు సత్వరమే మొదలు పెట్టే విధంగా వినతి పత్రం అందజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో

బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ పి వెంకట్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ పి. ఆనంద్, సీనియర్ న్యాయవాదులు చౌదరి యాదవ రెడ్డి మరియు గోవర్ధన్ రెడ్డి లవ కుమార్ గారూ గవర్నమెంట్ జిపి శ్రీనివాసరావు రమేష్ కుమార్, పరమేష్, నర్సింలు, అనంతయ్య, రాజు, తదితరులు పాల్గొన్నారు.

సత్యమేవ జయతే

ఆదివారం 28 సెప్టెంబర్ 2025

**వికారాబాద్ జిల్లాలో రహదారుల విస్తరణ, అభివృద్ధిపై కేంద్ర రోడ్డు, రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ గారిని కలిసిన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ గారు, తాండూరు శాసనసభ్యులు బి. మనోహర్ రెడ్డి.**



సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా..నాగపూర్ లోని నివాసంలో గడ్కారీ గారిని కలిసిన స్పీకర్ ప్రసాద్ కుమార్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సీనియర్ నాయకులు కొత్తగడి మాణిక్ రెడ్డి, ఉత్తమ్ చంద్ గార్లు వికారాబాద్ జిల్లాలోని నాలుగు రాష్ట్ర రహదారులను జాతీయ రహదారులగా మార్చి అభివృద్ధి చేయాలని వినతిపత్రం.ఇచ్చారు.

ఈ నాలుగు రోడ్ల నిర్మాణంతో వికారాబాద్ జిల్లా అభివృద్ధి చెందుతుంది. ప్రముఖ పర్యాటక ప్రాంతం అనంతగిరికి రవాణా సౌకర్యం పెరిగి పర్యాటకులు రావడానికి సులభంగా ఉంటుంది. తాండూరు ప్రాంతంలోని సిమెంట్ పరిశ్రమలకు రవాణా సౌకర్యం మరింతగా మెరుగుపడి పారిశ్రామిక ప్రోత్సాహం ఉంటుంది. వికారాబాద్ నియోజకవర్గంలోని మారుమూల ప్రాంతాలకు కనెక్టివిటీ పెరిగి ప్రజలకు సౌలభ్యం కలుగుతుందని వివరించారు.

సానుకూలంగా స్పందించిన గడ్కారీ గారు వికారాబాద్ జిల్లాలోని రోడ్ల అభివృద్ధికి తప్పకుండా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

ప్రపోజల్స్...

1. మన్నెగూడ- వికారాబాద్- తాండూరు- జహీరాబాద్- బీదర్.
2. తాండూరు- మారేపల్లి- పెద్దేముల- మర్పల్లి- మోమిన్ పేట- సదాశివపేట.
3. వికారాబాద్- మోమిన్ పేట.
4. కోకాపేట ఓ ఆర్ ఆర్ నుండి) - శంకర్ పల్లి- మోమిన్ పేట్- మర్పల్లి- బుదేర.కు ఇచ్చారు.

## వికారాబాద్ జిల్లా ఎంపీటీసీ రిజర్వేషన్ వివరాలు.

.. సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా..

వికారాబాద్ మండలం ఎస్సీ పులుసుమామిడి (మహిళా) మైలార్ దేవరంపల్లి (జనరల్) బీసీ సిద్దులూరు (మహిళా) పులుమద్ది (మహిళా), సర్పన్ పల్లి (మహిళా) జనరల్ మదన్ పల్లి (జనరల్) గొట్టిముక్ల( మహిళా)మోమిన్ పేట మండలం ఎస్టీ మేకవనంపల్లి (మహిళా )ఎస్సీ చీమల్ ధరి (జనరల్ ) గుడుపల్లి మహిళా , మొరంగపల్లి మహిళా (జనరల్ ) బీసీ ఎన్నెపల్లి(జనరల్ ), ఎన్కతల (జనరల్ ) టేకుల పల్లి (మహిళా)జనరల్ మోమిన్ పేట (జనరల్ ), కొల్కోంద (మహిళా ), వెల్ చాల్ (జనరల్ ) మర్పల్లి మండలం ఎస్టీ కల్కోడ (ఎస్టీ జనరల్ ) ఎస్సీ మర్పల్లి (మహిళా ) పంచలింగాలు (జనరల్ ) తుమ్మలపల్లి (మహిళా) బీసీ కొత్లాపూర్ (మహిళా), బిల్కాల్ (జనరల్ ), బూచన్ పల్లి(జనరల్), పట్లూర్ 1, 2 (జనరల్), జనరల్ ఘణాపూర్ (మహిళా), మల్ శెట్ పల్లి (జనరల్ ), సిరిపురం (మహిళా), మర్పల్లి 2 (జనరల్ ) కోట్ పల్లి మండలం ఎస్సీ బార్వాద్ (మహిళా) కొత్తపల్లి (జనరల్ )బీసీ కరీంపూర్ (జనరల్ ) రాంపూర్ ( మహిళా) జనరల్ మోత్కుపల్లి (జనరల్ ) కోట్పల్లి (మహిళా)ప్రకటన చేశారు.

## జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి చేతుల మీదుగా సైబర్ వారియర్స్‌కు టీ-షర్టుల పంపిణీ...






సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా..వికారాబాద్: జిల్లాలో సైబర్ నేరాలపై ప్రజలలో అవగాహన పెంపొందించడానికి జిల్లా ఎస్పీ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో నుండి అందించిన ప్రత్యేక టీ-షర్టులను జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో ఉన్న సైబర్ వారియర్స్‌కు పంపిణీ చేశారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ఆన్‌లైన్ మోసాలు, ముఖ్యంగా ఆర్థిక మోసాలు, సోషల్ మీడియా దుర్వినియోగం, గుర్తు తెలియని లింక్‌లు మరియు ఫిషింగ్ వంటి వాటిపై ప్రజలు జాగ్రత్తగా ఉండాలి అని హితవచ్చించారు. సైబర్ వారియర్స్ యొక్క బాధ్యతను ప్రత్యేకంగా గుర్తిస్తూ, గ్రామీణ ప్రాంతాలు, విద్యా సంస్థలలో సైబర్ నేరాలపై అవగాహన కల్పించడం, ప్రజలకు సురక్షితంగా ఉండే మార్గాలు తెలియజేయడం వారి ముఖ్య కర్తవ్యం అని తెలిపారు. అంతేకాక, జిల్లా ఎస్పీ సైబర్ వారియర్స్‌కు తదుపరి స్థాయి శిక్షణ అడ్వాన్స్ డ్ (ట్రైనింగ్), డిజిటల్ ఫోరెన్సిక్స్, నేర పరిశోధనా పద్ధతులపై నిరంతర శిక్షణ అందించే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సైబర్ వారియర్స్ పూర్తి ఉత్సాహంగా పాల్గొన్నారు.

### స్థానిక సమరం..!

**- జిల్లాలో ఎంపీటీసీ, జెడ్పీటీసీల రిజర్వేషన్లు ఖరారు**

**-20 జెడ్పీటీసీ, 20 ఎంపీటీసీలకు నోటీఫికేషన్ జారీ**

**- స్థానాలను రిజర్వేషన్లను ప్రకటించిన జిల్లా కలెక్టర్..**



సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా...వికారాబాద్, : వికారాబాద్ జిల్లా పరిధిలోని ఎన్నికల రిజర్వేషన్స్ ప్రక్రియ విజయవంతంగా పూర్తయిందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా మొత్తం 20 జడ్పీటీసీ స్థానాలు, 20 మండల పరిషత్ అధ్యక్షులు, అలాగే ఎంపీటీసీ సభ్యులు, వార్డు సభ్యులు, సర్పంచ్ పదవుల రిజర్వేషన్స్ పూర్తి చేయబడి, జిల్లా గెజిట్ కూడా విడుదల చేయబడిందన్నారు. ముఖ్యంగా మహిళా రిజర్వేషన్లను లాటరీ పద్ధతిలో అన్ని రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో పారదర్శకంగా నిర్వహించారు..

# మరణించిన వ్యక్తుల బ్యాంకు ఖాతాల సత్వర సెటిల్మెంట్

బ్యాంకులకు కొత్త మార్గదర్శకాలు జారీ చేసిన ఆర్బీఐ మరణించిన ఖాతాదారుల బ్యాంక్ ఖాతాలు, లాకర్లు, వాటిలోని వస్తువులను వారి నామినీలకు అప్పగించే సెటిల్మెంట్ ప్రక్రియను భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్బీఐ) సులభతరం చేసింది. దీనికి సంబంధించి కొత్త మార్గదర్శకాలు జారీ చేసింది. వచ్చే ఏడాది మార్చి 31లోగా వీలైనంత త్వరగా ఈ మార్గదర్శకాలు అమలు చేయాలని కోరింది.

చనిపోయిన వ్యక్తి బ్యాంక్ ఖాతాలోని మొత్తాన్ని నామినీకి, జాయింట్ ఖాతా అయితే సర్వైవర్కు చెల్లించాలి. ఒకవేళ ఖాతాదారు ఎవరినీ నామినీగా పేర్కొనక పోయినా, డిపాజిట్ మొత్తం నిర్ణీత మొత్తానికి లోబడి ఉంటే, బ్యాంకులు ఆ మొత్తాన్ని సులభతర పద్ధతిలో సెటిల్ చేయాలి.

సహకార బ్యాంకులైతే రూ.5 లక్షల లోపు, ఇతర బ్యాంకులైతే రూ.15 లక్షలను గరిష్ఠ పరి మితిగా పెట్టుకోవాలి.




బ్యాంకుల బోర్డులు అనుమతిస్తే ఇంతకు మించిన మొత్తాన్ని కూడా అనుమతించవచ్చు. అయితే ఇందుకు వారసత్వం సర్టిఫికెట్లు లేదా చట్టబద్ధ వారసుడనే సర్టిఫికెట్లు తీసుకోవాలి.

చనిపోయిన ఖాతాదారుల నామినీలు, వారసుల నుంచి క్లెయిమ్ అందిన 15 రోజుల్లోగా సెటిల్మెంట్ పూర్తి చేయాలి...

# ఏసీబీకి చిక్కిన మరో అవినీతికి తో మింగళం.

**రైతు నుంచి లంచం తీసుకుంటూ పట్టుబడ్డ ఎంపీడీవో కార్యాలయం ఉద్యోగి**

ఏసీబీ అధికారులు ఎన్ని దాడులు చేస్తే... అంత అవినీతి ప్రభుత్వ కార్యాలయంలో పెరిగిపోతూనే ఉంది. ప్రతిరోజు తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడో ఒకచోట ఒకరు ఇద్దరు అవినీతి అధికారులు ఎసిబికి పట్టుపడుతూనే ఉన్నారు. అయినప్పటికీ కాసులకు కక్కుర్తి పడ్డ అవినీతి అధికారులు మాత్రం వారికి లంచం ఇబ్బందే ఏ పని కూడా చేయడం లేదు. తప్పని పరిస్థితుల్లో బాధితులు ఏసీబీని ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రజల మంచిర్యాల జిల్లా కన్నేపల్లి ఎంపీడీవో కార్యాలయలో ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్గా పనిచేస్తున్న దుర్గ ప్రసాద్, ఓ రైతు వద్ద నుంచి పదివేల రూపాయల లంచం తీసుకుంటూ శనివారం సాయంత్రం ఏసీబీకి పట్టుబడ్డారు. ఒకవైపు ఉదయం మేడ్చల్ టౌన్ ప్లానింగ్ అధికారి రామకృష్ణారెడ్డి ఇంట్లో ఏసీబీ సోదాలు కొనసాగుతుండగానే, మంచిర్యాల జిల్లా కన్నెపల్లి ఎంపీడీవో కార్యాలయంలో ఉద్యోగిగా పనిచేస్తున్న దుర్గ ప్రసాద్ లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కడం గమనహరం...



# పరిశ్రమల వ్యర్థ జలాలు నిలుపుదలకు చర్యలు లేవా... లేదా సంబంధిత శాఖ అధికారులకు వారిచ్చే థాయిలాలు చట్టాలను సైతం చుట్టాలుగా మార్చుకున్నారా....



**జిల్లా కలెక్టర్ ప్రత్యేక బృందాలతో పరిశీలించి వ్యర్థాలను వదులుతున్న సంబంధిత పరిశ్రమల పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి....**

**రాష్ట్ర అత్యున్నత పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఉన్నత అధికారులు కూడా స్పందించకపోతే రైతుల ఆత్మఘోషను ఎవరితో చెప్పుకుంటే పరిష్కారం అవుతుంది...**

**పర్యావరణవేత ప్రొఫెసర్ పురుషోత్తం రెడ్డి గ్రామ రైతులతో కలిసి నల్లకుంట వ్యర్థ జలాలను ప్రత్యక్షంగా సందర్శించారు...**





సత్యమేవ జయతే - గుమ్మడిదల పరిశ్రమల వ్యర్థ రసాయన జలాలతో కుంటలు గొలుసు కట్టు చెరువులు, వాటి క్రింద ఉన్నటువంటి పంటలు పూర్తిగా కలుషితమైతున్నాయని గత 20 రోజుల నుండి రాష్ట్రవ్యాప్తంగా సోషల్ మీడియాలో హల్చల్ నడుస్తున్నప్పటికీ ఆ గ్రామ రైతులు జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాలను ఇచ్చినప్పటికీ సమస్యపై దర్యాప్తు చేయకపోవడంతో సనత్ నగర్ పిసిబి మెంబర్ సెక్రెటరీ కి కూడా ఫిర్యాదు చేసినప్పటికీ కూడా అట్టి పరిశ్రమపై చర్యలు తీసుకోకపోవడంలో ఆంతర్యం ఏమిటో ప్రజాక్షేత్రంలో పత్రికముఖంగా వెల్లడించాలన్నారు. శనివారం పర్యావరణవేత ప్రొఫెసర్ పురుషోత్తం రెడ్డి గ్రామ రైతులతో కలిసి నల్లకుంట వ్యర్థ జలాలను ప్రత్యక్షంగా సందర్శించారు ఈ సందర్భంగా ప్రొఫెసర్ పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ.. కేవలం పరిశ్రమ యాజమాన్యాలు ఇస్తున్నటువంటి థాయిలాల్లతో వాటి వల్ల రైతుల పంటలు నష్టపోతున్నప్పటికీ సంబంధిత శాఖ అధికారులతో పాటు జిల్లా ఉన్నత అధికారులు పట్టించుకోవడం లేదన్నారు ఇకపై వర్షం నీటితో కలిపి వ్యర్థ జలాలను వదులుతున్న పరిశ్రమల పై రైతులే కలిసికట్టుగా ఉండి సమిష్టి కృషితో ప్రత్యక్షంగా పోరాటానికి దిగడానికి కార్యచరణను ప్రకటించనున్నామన్నారు. ఏవైనా జరిగే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. రైతులందరూ కలిసి కట్టుగా ఉండి శాంతియుత పోరాటం చేసి పరిశ్రమ యాజమాన్యం దిగివచ్చే విధంగా రాజకీయాలకతీతంగా రైతులందరికీ న్యాయం జరిగే విధంగా పోరాడుదాం అన్నారు. పర్యావరణ ఉద్యమకరుడు జ్ఞానేశ్వర్, ఎం మంగయ్య, స్వేచ్ఛ రెడ్డి, బాల్ రెడ్డి, జైపాల్ రెడ్డి, బాలకృష్ణ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, సత్తిరెడ్డి, శ్రీనివాస్, రాజు, వీరేష్, సిహెచ్ పెద్ద రాజు, పద్మా రెడ్డి, తదితర గ్రామస్తులు తన వెంట ఉన్నారు.

## రానున్న మూడు రోజుల్లో భారీ వర్షాలు- ఎమ్మెల్యే కాలే యాదయ్య విజ్ఞప్తి..



సత్యమేవ జయతే -వికారాబాద్ జిల్లా/నవాబ్ పేట్
రానున్న మూడు రోజులలో తెలంగాణలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని చేవెళ్ల ఎమ్మెల్యే శ్రీ కాలే యాదయ్య గారు విజ్ఞప్తి చేశారు.
ఎమ్మెల్యే యాదయ్య గారు ప్రజలకు జారీ చేసిన సూచనలు:వర్షం కారణంగా హైదరాబాద్-చెవెళ్ల రహదారులపై వాహనదారులు జాగ్రత్తగా ప్రయాణించాలి.
విద్యార్థులు, తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి. వర్షపు కాల్వలు, చెరువుల దగ్గర పిల్లలను అనుమతించకూడదు.
వర్షం ఎక్కువగా కురిసే ప్రాంతాల్లో ప్రజలు బయటకు వెళ్లకుండా ఇంట్లోనే ఉండాలి.
ఇళ్లు, గృహాలు నీటితో నిండిన సందర్భాల్లో విద్యుత్ పరికరాలను జాగ్రత్తగా వాడాలి.
వర్షపు నీరు చేరే ప్రాంతాల్లో ఉన్న పౌరులు అప్రమత్తంగా ఉండాలి.
అత్యవసర సమయాల్లో స్థానిక అధికారులను సంప్రదించాలని, ఎలాంటి సమస్యలు ఎదురైనా తక్షణమే సమాచారం అందించాలని ఎమ్మెల్యే గారు కోరారు.
ప్రజల భద్రత మా ప్రథమ కర్తవ్యము. అందరూ అప్రమత్తంగా ఉండి ప్రభుత్వ సూచనలు పాటించాలి అని కాలే యాదయ్య గారు పేర్కొన్నారు.

## హైదరాబాద్ పోలీస్ కమిషనర్ గా సజ్జనార్

## హైదరాబాద్

**ుతెలంగాణలో భారీగా ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల బదిలీ**




సత్యమేవ జయతే -తెలంగాణ ఆరుగురు ఐఏఎస్ అధికారుల బదిలీ
23 మంది ఐపీఎస్ అధికారుల బదిలీ
హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా సజ్జనార్
ుఇంటెలిజెన్స్ చీఫ్‌గా విజయ్‌కుమార్
హెూంశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీగా సీవీ ఆనంద్
ఆర్టీసీ ఎండీగా నాగిరెడ్డి, ఫైర్ డీజీగా విక్రమ్‌సింగ్
పౌర సరఫరాల కమిషనర్‌గా స్టీఫెన్ రవీంద్ర
రాజన్న సిరిసిల్ల కలెకర్ట్‌పై బదిలీ వేటు
ఇటీవల వివాదాస్పదమైన కలెక్టర్ వ్యవహారం
సిరిసిల్ల జిల్లా కలెక్టర్‌గా హరిత
ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్‌గా రఘునందన్‌రావు
సురేంద్ర మోహన్‌కు వ్యవసాయశాఖ బాధ్యతలు
స్పెషల్ సెక్రటరీగా సందీప్‌కుమార్ ఝా
విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీజీగా శిఖా గోయల్
గ్రేహౌండ్స్ ఏడీజీగా అనిల్‌కుమార్
జిఏడి పొలిటికల్ సెక్రటరీగా రిజ్వీ
హైదరాబాద్ క్రైమ్స్ అడిషనల్ సీపీగా శ్రీనివాసులు
హైదరాబాద్ అడిషనల్ శాంతి భద్రతల సీపీగా తసఫీర్ ఇక్బాల్
వెస్ట్‌జోన్ డీసీపీగా సీహెచ్ శ్రీనివాస్
మల్టీజోన్-2 ఏ డి జి డీఎస్ చౌహాన్
సిద్దిపేట సీపీగా ఎస్.ఎం.విజయ్‌కుమార్
నారాయణపేట ఎస్పీగా వినీత్
ుసీబీ డీజీగా చారు సిన్హా సిఐడి చీఫ్‌గా వీవీ శ్రీనివాసరావు
ఏసీబీ జాయింట్ డైరెక్టర్లుగా సింధు శర్మ, ప్రవీణ్‌కుమార్
రాజేంద్రనగర్ డీసీపీగా యోగేష్ గౌతమ్
మాదాపూర్ డీసీపీగా రీతిరాజ్
ఎల్బీ నగర్ డీసీపీగా బి.అనురాధ

**వర్షానికి కూలిన ఇళ్లు..!**

**%-% యాలాల మండలంలో ఘటన**

**%-% ఆదుకోవాలని బాధితురాలి వేడుకోలు..**



సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా..
తాండూరు, : తాండూరు నియోజకవర్గంలో కురుస్తున్న భారీ వర్షానికి ఇళ్లు కూలిపోయింది. ఈ సంఘటన యాలాల మండలం ముకుందాపూర్ గ్రామంలో చోటు చేసుకుంది.
బాధితురాలు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన కేశావత్ దేవమ్మ కూలీ పనులు చేస్తూ తనకున్న ఇంట్లో జీవనం సాగిస్తుంది. కొన్నినెలల క్రితమే భర్త చనిపోయాడు. అయితే గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఆమె ఇంటి పైకప్పు కూలిపోయింది. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. ఇంట్లో ఉన్న వస్తువులు ధ్వంసమయ్యాయి. ఎలాంటి ఆధారం లేని తనకు పరిహారం అందించి ఆదుకోవాలని బాధితురాలు కేశావత్ దేవమ్మ కోరుతోంది..

# ఉత్తమ జర్నలిస్టు అవార్డు అందుకున్న ప్రజా వాయిస్ సీఈవో మేనం శ్యామ్

**తెలంగాణ నుండి మేనం శ్యామ్ తో పాటు మరో ముగ్గురికి అవార్డుల ప్రధానం.**




కుత్బుల్లాపూర్,సెప్టెంబర్ 27, సత్యమేవ జయతే ప్రతినిధి:-డాక్టర్ ధనాశి ఉషారాణి సంకల్పంతో తెలుగు భాష కల్చరర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాలలో ఆయా రంగాలలో విశేషమైన కృషి చేస్తున్న వారిని గుర్తించి శనివారం విజయవాడలోని గాంధీనగర్ లో ఉత్తమ అవార్డులను అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ లోని డాక్టర్లు, లాయర్లు, సినీ ప్రముఖులకు కలిసి సీనియర్ జర్నలిస్టులకు అవార్డులను ప్రధానం చేశారు.
ఆంధ్రప్రదేశ్ తో పాటు తెలంగాణ రాష్ట్రంలో నలుగురిని ఉత్తమ జర్నలిస్టుగా గుర్తించి వారికి అవార్డులతో పాటు మెమొంటోలను అందించి శాలువాలతో సత్కరించారు. ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు తమ వార్త కథనాలతో స్పందిస్తూ, సమాజసేవలో మేముసైతం అంటూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిలుస్తూ, ప్రభుత్వ ఫలాలను ప్రజలకు అందే విధంగా అభివృద్ధి,సంక్షేమానికి పాటుపడుతూ ఎనలేని కృషి చేస్తున్న నలుగురు ఉత్తమ జర్నలిస్టులను ఈ అవార్డులకు ఎంపిక చేయడం జరిగిందని డాక్టర్ ధనాశి ఉషారాణి పేర్కొన్నారు. అందులో భాగంగా ప్రజా వాయిస్ సీఈవో మేనం శ్యామ్ కి ఉత్తమ జర్నలిస్టు అవార్డుతోపాటు మెమొంటో ప్రధానం చేయడం జరిగింది. అదేవిధంగా జర్నలిజంలో ఒక లెజెండరీ అయినా ఆనం చిన్ని వెంకటేశ్వరరావు. బాపట్ల కృష్ణమోహన్ తో పాటు కరీంనగర్ కు చెందిన మరోక జర్నలిస్టుకు ఈ అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా మేనం శ్యామ్ మాట్లాడుతూ జర్నలిస్ట్ కు కావాల్సింది సరైన గుర్తింపు అనీ, అలాంటి గుర్తింపు ఇటువంటి కార్యక్రమాల ద్వారానే లభిస్తుందని పేర్కొన్నారు. జర్నలిస్టుల కృషి ని గుర్తించి వారిని ప్రోత్సహిస్తూ ఇలాంటి అవార్డులను అందిస్తున్న డాక్టర్ ఉషారాణి కి ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు. అదే విధంగా తిరుపతికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ సంపాదకీయులు ప్రసాద్ కి ధన్యవాదాలు తెలియజేశారు. జర్నలిజం అనేది స్వార్థం కోసం, ఆర్థిక సంపాదన కోసం కాదనీ, ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలబడి ప్రజాసేవలో పాలు పంచుకోవడం అన్నారు. అందులో భాగంగానే ఇంతకుముందు తనకు తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విజయవాడలో జరిగిన అతిపెద్ద కార్యక్రమంలో ఉత్తమ జర్నలిస్ట్ అవార్డు లభించడం జరిగిందని, ఇది రెండవ ఉత్తమ జర్నలిస్టు అవార్డు అని కొనియాడారు. అందులో ఈ రెండు అవార్డులు విజయవాడలోనే ఆ కనకదుర్గమ్మ వారి ఆశీస్సులతో అందుకోవడం ఎంతో సంతోషంగా ఉందని, అమ్మవారి కృపాకటాక్షాలతో మున్ముందు పేద ప్రజల వైపునే మా ప్రజా వాయిస్ ఉంటుందని తెలిపారు. ఇంత గొప్ప అవకాశం కల్పిస్తున్న తెలుగు రాష్ట్రాల ప్రజలతో పాటు డాక్టర్ ఉషారాణి కి ప్రత్యేక అభినందనలు ధన్యవాదాలు తెలియజేశారు.

# అతలాకుతలం.. తాండూరులో దంచికొట్టిన వాన

**-% తెగిన కోకట్ కాగ్నా నది రోడ్డు**

**%-% గౌతాపూర్లో నీట మునిగిన విద్యుత్ సబ్ స్టేషన్**

**%-% సంగెంకలాన్ వాగులో కొట్టుకుపోయిన బైకులు**

**%-% బెల్కటూర్ వాగులో చిక్కుకున్న లారీ డ్రైవర్లు**

**%-% బషీరాబాద్ జీవన్గీలో 130 గోవుల మృత్యువాత...**



. సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.
తాండూరు,.. : తాండూరు నియోజకవర్గంలో రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో అంతా అతలాకుతలంగా మారిపోయింది. గతంలో ఎన్నడూ లేని విధంగా వానలు దంచికొట్టాయి. నియోజకవర్గంలోని వాగులు, వంకలు పొంగిపొర్లాయి. వరదల ఉధృతికి రహదారులు దెబ్బతిన్నాయి. పలు గ్రామాలు జలదిగ్బంధం అయ్యాయి. గ్రామాల్లో ఇండ్లలోకి వరదనీరు చేరడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. పంటలు నీటమునగడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. తాండూరు పట్టణంలో పలు కాలనీలో వరద నీరు ప్రవహించింది. మురుగు కాలువలు పొంగిపొర్లాయి. తాండూరు %-% కోడంగల్ రోడ్డు మార్గంలోని కాగ్నానది మళ్లీ ఉప్పొంగి ప్రవహించింది. కోకట్ సమీపంలోని కాగ్నానది రోడ్డు తెగిపోయింది. దీంతో ఈ మార్గంలోని గ్రామాలకు రాకపోకలు స్తంభించాయి.
వాగులో చిక్కుకున్న లారీ, కొట్టుకుపోయిన బైకులు
భారీ వర్షాల వల్ల తాండూరు మండలంలో వాగుల మధ్య ఓలారీ చిక్కుకుపోయింది. సంగెంకలాన్ వద్ద వాగులో పలువురి బైకులు చిక్కుకుపోయాయి. కరణ్ కోట్ ఓగీపూర్ మార్గంలోని వాగులో రూరల్ండ్ నుంచి లారీ చిక్కుకుపోయింది. లారీలో ఎండీ ముజాహిద్, బుడ్డీ రాం ఇద్దరు డ్రైవర్లు సిమెంట్ లొ డ్ కోసం వచ్చారు. వర్షాల వల్ల ప్రవహించిన వాగులో వారు ఇరుక్కుపోయారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు, రెవెన్యూ శాఖల అధికారులు చర్యలు చేపట్టారు. తాండూరు సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ పరిశీలించారు.

ఎన్డీఆర్ఎఫ్ బృందాను రంగంలోకి దించి లారీ డ్రైవర్లను కాపాడారు. అదే విధంగా సంగెంకలాన్ గ్రామ సమీపంలోని వాగు వద్ద సిమెంట్ కర్మాగారాలకు వెళ్లే ఉద్యోగుల బైకులు వాగులో కొట్టుకుపోయాయి. వాగులో వరద ఉధృతి తగ్గిన తరువాత యజమానులు వారి బైకులను తిరిగి తెచ్చుకున్నారు. గౌతాపూర్‌లో విద్యుత్ సబ్ స్టేషన్ నీట మునిగిపోయింది. దీంతో ఆయా గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.
పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యే
మరోవైపు తాండూరులో భారీ వర్షాల వల్ల ఏర్పడిన పరిస్థితులను వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి, తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిలు పరిశీలించారు. యాలాల మండలం కోకట్ కాగ్నానది పరిసర ప్రాంతాలను సందర్శించారు. వరద ఉధృతి తగ్గుముఖం తరువాత తీసుకోవాల్సిన చర్యలపై మాట్లాడుకున్నారు.
జీవన్గీలో గోవుల మృత్యువాత
తాండూరు నియోజకవర్గం బషీరాబాద్ మండలం జీవన్గీ గ్రామంలో దారుణం జరిగింది. గ్రామ సమీపంలోని మహబూబ్ నగర్ ప్రాంతానికి చెందిన ఓ రాజకీయ నేతకు చెందిన గోశాలలో 130 గోవులు మృత్యువాత పడ్డాయి. గ్రామం మీదుగా ప్రవహిస్తున్న నది ఉధృతంగా ప్రవహించడంతో గోశాల వద్దకు పోటెత్తింది. ఈ క్రమంలో గోవులు అన్ని మృత్యువాత పడ్డాయి. ఇందులో నుంచి సుమారు 12 గోవులు ప్రాణాలతో తప్పించుకున్నట్లు గ్రామస్తులు తెలిపారు.

# ఘనంగాతెలంగాణ బోధి వృక్షం కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి

సత్యమేవ జయతే - సంగారెడ్డి సంగారెడ్డి : సంగారెడ్డి జిల్లా కేంద్రంలో తెలంగాణ స్వాతంత్ర సమరయోధుడు, తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ అర్పించారు.
ఈ సందర్భంగా ప్రజాకవి కాళోజి సాహిత్య వేదిక వ్యవస్థాపకులు, ప్రముఖ కవి%-%రచయిత దప్పోల్ల రమేష్ మాట్లాడుతూ %-%"తెలంగాణ బాపూజీగా చరిత్రలో చిరస్మరణీయుడైన కొండా లక్ష్మణ్ బాపూజీ మూడు తరాల తెలంగాణ ఉద్యమానికి ప్రత్యక్ష సాక్షిగా నిలిచారు. తెలంగాణ ఉద్యమానికి బోధి వృక్షంలా నీడనిచ్చిన మహనేత, త్యాగశీలి. తన స్వగృహాన్ని ఉద్యమ క్షేత్రంగా మలిచిన మహానుభావుడు. ఆయన లేకుండా తెలంగాణ రాష్ట్ర ఉద్యమ చరిత్ర అసంపూర్ణం" అని అన్నారు.అలాగే ఆయన మరింతగా మాట్లాడుతూ %-%"తెలంగాణ కోసం తొలిసారి మంత్రి పదవికి రాజీనామా చేసిన వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ. ఉద్యమం కోసం పదవులనే కాక ఆస్తులనూ తృణప్రాయంగా వదులుకున్న ఆదర్శప్రాయ నాయకుడు. గాంధీయవాదిగా తన జీవన విధానం, విలువలు, ఆచరణలో ఆయనకు ప్రత్యేకత ఉంది. తుది శ్వాస విడిచేంతవరకు తెలంగాణ కోసం పిడికిలి బిగించి పోరాడిన యోధుడిగా చరిత్రలో నిలిచిపోయారు" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బాబూ జగ్జీవన్ రామ్ సమతా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్. వేణుగోపాల్, ప్రముఖ కవిగాయకోపాధ్యాయులు సొన్నాయిల బాలరాజ్, సి. సాయిలు, డి. నాగరాజు, రాంచందర్, జాన్ తదితరులు పాల్గొని బాపూజీకి నివాళు లర్పించారు.



సత్యమేవ జయతే



- సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి
- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి
- తాండూరులో ఏటీసీ కేంద్రం ప్రారంభం..



సత్య మేవ జయతే . వికారాబాద్ జిల్లా. తాండూరు,. : యువతకు సాంకేతిక పరిజ్ఞానంతో నైపుణ్యాలను అందించే వేదికలుగా ఏటీసీ (అడ్వాన్స్డ్ టెక్నాలజీ) కేంద్రాలు నిలుస్తాయని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అన్నారు. శనివారం తాండూరు పట్టణం హైదరాబాద్ రోడ్డు మార్గంలోని డబుల్ బెడ్ రూం ఇళ్ల వద్ద అందుబాటులోకి వచ్చిన ఏటీసీ కేంద్రాన్ని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలకులు అభివృద్ధిని, సంక్షేమాన్ని పేపర్లకే పరిమితం చేశారని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత యువతకు, నిరుద్యోగులకు ఎన్నో అవకాశాలను కల్పిస్తోందని అన్నారు. ఒకప్పటిక ఐటీఐ కాలేజీల స్థానంలో ఆధునాతన పరికరాలతో ఉపాధి అవకాశాలను మెరుగుపరిచేందుకు ఏటీసీ కేంద్రాలను అందుబాటులోకి తెచ్చిందన్నారు. ఈ ఏటీసీ కేంద్రాలు యువత నైపుణ్యాలు, ఉపాధి అవకాశాలకు వేదికలుగా మారుతున్నాయని అన్నారు.

యువత ఈ ఏటీసీ ( పరిజ్ఞానాలను, ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తాండూరులో ఏర్పాటు చేసిన ఏటీసీ కేంద్రంలో 172 సీట్లు పూర్తికావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ జిల్లా వైస్ చైర్మన్ రవీందర్ గౌడ్, నాయకులు అబ్దుల్ రవూఫ్, మాజీ కౌన్సిలర్ ప్రభాకర్ గౌడ్, కాలేజీ ప్రిన్సిపల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నవాబ్ పేట్‌లో వర్షం బీభత్సం-రైతుల ఆర్థిక వ్యవస్థపై గట్టి దెబ్బ



సత్యమేవ జయతే-వికారాబాద్ జిల్లా/నవాబ్ పేట్నవాబ్ పేట్ మండలం రెండు రోజులుగా కురుస్తున్న అతి భారీ వర్షాల కారణంగా వ్యవసాయ రంగం అతలాకుతలమైంది. గంటల కొద్దీ కురిసిన వర్షం పత్తి, పూలు, కూరగాయల పంటలను మట్టిలో కలిపేసింది. ముఖ్యంగా కోత దశలో ఉన్న పత్తి పంట మొత్తం వరదనీటిలో మునిగిపోవడంతో రైతులు తీవ్ర ఆవేదనలో మునిగిపోయారు. ఈ సీజన్ మొత్తానికి పెట్టుబడులే పెట్టాం. పంట చేతికి రాకముందే వర్షం తుడిచేసింది. ఇంతకు ముందు ఇలాంటి వర్షాలు ఎప్పుడూ చూడలేదు. ఇప్పుడు ఏమి చేయాలో అర్థం కావడం లేదు,అంటూ మండల రైతులు కన్నీరు మున్నీరుగా తమ బాధను వ్యక్తం చేస్తున్నారు.

ప్రస్తుతం రైతులు ప్రభుత్వ సహాయమే తమకు చివరి ఆశగా చూస్తున్నారు. ప్రభుత్వం తక్షణం స్పందించి, నష్టంపై సర్వే నిర్వహించి తగిన పరిహారం ప్రకటించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## గ్రూప్-1 సెలెక్టెడ్ అభ్యర్థులను అభినందించిన ఎమ్మెల్యే టీ రామ్మోహన్ రెడ్డి..



సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా..గ్రూప్-1 లో సెలెక్ట్ అయిన అభ్యర్థులు పరిగి నియోజకవర్గం కుల్కచర్ల మండలానికి చెందిన తుప్పలి మౌనిక మేడ్చల్ జిల్లా సబ్ రిజిస్ట్రార్‌గా మరియు కుల్కచర్ల మండలం తిరుమలపూర్ గ్రామానికి చెందిన మారుతి మున్సిపాలిటీ కమిషనర్‌గా ఎంపిక కావడం పట్ల పరిగి ఎమ్మెల్యే %ు% డిసిసి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి గారు హర్షం వ్యక్తం చేశారు.

నియామక పత్రాలు అందుకున్న సందర్భంగా ఎమ్మెల్యే టీ ఆర్ ఆర్ వారు మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే టీ రామ్మోహన్ రెడ్డి వారిని అభినందిస్తూ,శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ %-% "మాకు ఉద్యోగ నియామకం రావడం కేవలం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంవల్లే సాధ్యమైంది.ఇంత తొందరగా నియామక పత్రాలు అందించడం కాంగ్రెస్ ప్రభుత్వంలోనే సాధ్యమైంది.జీవితాంతం కాంగ్రెస్ ప్రభుత్వానికి రుణపడి ఉంటాను" అని ఆనందం వ్యక్తం చేశారు.ఎమ్మెల్యే టీ రామ్మోహన్ రెడ్డి వారితో కలిసి భోజనం చేశారు.

# ఘనంగాస్వాతంత్ర్య సమరయోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి వేడుకలు

- ఘన నివాళులు అర్పించిన యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కూన వేణు



సత్యమేవ జయతే - సంగారెడ్డి

సంగారెడ్డి : తెలంగాణ స్వాతంత్ర సమరయోధుడు, తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర పోరాట సేనాని ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కూన వేణు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.

- "తెలంగాణ సమాజం కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు"

తరువాత మాట్లాడిన డాక్టర్ కూన వేణు మాట్లాడుతూ %-%"కొండా లక్ష్మణ్ బాపూజీ నిజమైన ప్రజానాయకుడు. కుల, వర్గ, ప్రాంతీయ ఆధిపత్యాలకు వ్యతిరేకంగా ఆయన జీవితమంతా పోరాటమే. తెలంగాణలో జాగీర్దార్, సంస్థానాధీశులు, వతన్‌దార్లు, దేశ్‌ముఖులు, దేశ్‌పాండేలు, ముక్తేదార్లు, ఇనాందార్లు, రెడ్డి%-%వేలమ దొరల నిరంకుశ పాలనలో ప్రజలు వెట్టిచాకిరి, ఆర్థిక దోపిడీ బారిన పడిన సందర్భంలో బాపూజీ పేద వృత్తి పనివారిని సంఘటితం చేసి పోరాట పటిమను అందించారు" అని గుర్తుచేశారు.

- "ఉద్యమం కోసం పదవి, ఆస్తుల త్యాగం"

అలాగే ఆయన మరింతగా మాట్లాడుతూ %-%"తెలంగాణ సాధన ఆయన చిరకాల వాంఛ. తొలి దశ, మలి దశ ఉద్యమాల్లో సేనానిగా వీరోచిత పోరాటం చేశారు. 1969 మార్చి 19న తెలంగాణ కోసం అప్పటి క్యాబినెట్ మంత్రి పదవిని తృణప్రాయంగా వదిలిపెట్టడం ఆయన గొప్పతనానికి నిదర్శనం. ఆ త్యాగం ఉద్యమ చరిత్రలో శిఖరం.

1950లో సహకార ఉద్యమాన్ని ప్రారంభించి, చేనేత పనివారుల కోసం ఆరంభ దశలోనే 150 చేనేత సహకార సంఘాలను స్థాపించడం ద్వారా వేలాది కుటుంబాలకు ఆర్థిక బలం అందించారు. ఆయన కృషి లేకుండా తెలంగాణలో చేనేత వర్గం బలపడేది కాదు" అని అన్నారు.

- "చరిత్రలో చిరస్మరణీయుడు"

- డాక్టర్ కూన వేణు చివరగా మాట్లాడుతూ %-%"కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ బోధి వృక్షంలా మూడు తరాల ఉద్యమానికి నీడనిచ్చారు. ఆయన త్యాగాలు, ఆలోచనలు, గాంధేయ స్ఫూర్తి ఎల్లప్పుడూ యువతకు మార్గదర్శకం" అని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో పలువురు యువజన సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, కవులు, రచయితలు పాల్గొని బాపూజీకి ఘనంగా నివాళులర్పించారు.

# నాణ్యతలేని విత్తనాలతో పంట నష్టపోయాం.. పరిహారం కోసం రోడ్డెక్కిన రైతులు



సత్యమేవ జయతే - కరీంనగర్

కరీంనగర్ : ఎన్నో ఆశలతో సాగు చేసిన పంట చేతికందే దశకు చేరుకోకుండానే దెబ్బతినడంతో ఆగ్రహించిన రైతులు రోడ్డెక్కారు. నాణ్యతలేని విత్తనాలు ఇచ్చి తమను నిండా ముంచిన విత్తన కంపెనీ, విక్రయించిన సీడ్ ఏజెన్సీ నిర్వాహకులపై చర్యలు తీసుకుని నష్టపరిహారం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మెట్‌పల్లి మండలం పెద్దాపూర్ గ్రామానికి చెందిన సుమారు 40 మంది బాధిత రైతులు శనివారం మెట్పల్లి పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ ఎదుట 63వ జాతీయ రహదారిపై బైఠాయించారు. వానా కాలం పంట సాగులో భాగంగా రైతులు మెట్పల్లి పట్టణంలోని శ్రీలక్ష్మి సీడ్స్ దుకాణం నిర్వాహకుని వద్ద కర్నూలుకు చెందిన అగ్రిసిస్ కంపెనీ వారి అద్భుత్ (కేఎస్ఆర్వీ-136) దొడ్డు రకం వరి విత్తనాలను రైతులు కొనుగోలు చేశారు. సుమారు 200 ఎకరాల్లో ఈ విత్తనం వరి సాగు చేశారు.

కాగా ఇటీవల సుడి దోమ, తెగుళ్లు సోకి పంట తీవ్రంగా దెబ్బతింది. పరిసరాల్లో వేసి వేరే రకం విత్తనాలకు సంబంధించి ఎలాంటి తెగుళ్లు రాకపోకగా కేవలం అద్భుత్ రకానికి సంబంధించిన వరికి మాత్రమే సుడిదోమ, తెగులు సోకడంతో పంట పూర్తిగా దెబ్బతినడంపై రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నాణ్యతలేని నాసిరకం విత్తనాలు ఇవ్వడం వల్లే తాము పంట నష్టపోయామని, తక్షణమే అగ్రిసిస్ కంపెనీ, విత్తనం అమ్మిన సీడ్స్ దుకాణంపై చర్యలు తీసుకుని తమకు నష్టపరిహారం ఇప్పించి ఆదుకోవాలని రోడ్డుపై బైఠాయించి డిమాండ్ చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు ఆందోళన చేస్తున్న రైతుల వద్దకు వెళ్లి రైతులతో మాట్లాడారు. పోలీసులు సర్దిచెప్పడంతో రైతులు శాంతించి రాస్తారోకోను విరమించారు. అనంతరం తమ డిమాండ్లతో వినతిపత్రాన్ని మండల వ్యవసాయాధికారి దీపిక, ఎస్ఐ కిరణ్ కుమార్‌కు అందజేశారు.

# పవన్ కల్యాణ్ మంచి సినిమాలు తీయండి.. ఓజీ సినిమాపై బుడ్డోడి వీడియో వైరల్



సత్యమేవ జయతే - హైదరాబాద్

హైదరాబాద్ : సాధారణంగా సినిమాలకు వాటి కంటెంట్, సన్నివేశాలను బట్టి సెన్సార్ బోర్డు సర్టిఫికెట్ జారీ చేస్తుందని తెలిసిందే. ప్రత్యేకించి అడల్ట్ కంటెంట్, హింసాత్మక దృశ్యాలున్న సినిమాలు ఏ రేటెడ్ కేటగిరిలోకి వస్తాయి. ఈ సినిమాలు చూసేందుకు చిన్నారులను అనుమతించరు.

ఇటీవలే పవన్ కల్యాణ్ నటించిన ఓజీ సినిమా ప్రేక్షకుల ముందుకొచ్చి సక్సెస్‌ఫుల్‌గా స్క్రీనింగ్ అవుతోంది. కాగా ఇందులో చిన్నారులపై ప్రభావం చూపించే హింసాత్మక సన్నివేశాలున్నాయని తెలిసిందే. నర్సాపూర్‌కు చెందిన బాలుడు రితిక్ తన తల్లిదండ్రులతో కలిసి రెండు రోజుల క్రితం ఓజీ చూసేందుకు హైదరాబాద్‌లోని జీఎస్ఎం థియేటర్‌కు వెళ్లాడు. అయితే ఓజీ ఏ రేటెడ్ మూవీ కావడంతో థియేటర్ వాళ్లు రితిక్‌ను లోపలికి అనుమతించలేదు. దీంతో తన ఫేవరేట్ హీరో పవన్ కల్యాణ్ సినిమా చూడలేకపోయానంటూ తన ఆవేదనను ఓ వీడియో ద్వారా షేర్ చేశాడు రితిక్.

హలో ఫ్రెండ్స్ నేను పవన్ కల్యాణ్ ఫ్యాన్.. మా నాన్న కూడా పవన్ కల్యాణ్ అభిమాని. పవన్ కల్యాణ్ ఏ సినిమా వచ్చినా మేం ఫస్ట్ డేనే వెళ్తాం. ఓజీ సినిమా వచ్చిందని మేం 2-3 గంటలు కష్టపడి 4 టికెట్లు రూ.2వేలు పెట్టి బుక్ చేసుకున్నం. మేం సినిమా చూసేందుకు థియేటర్‌కు వెళితే ఇది ఏ సర్టిఫికెట్ మూవీ అని నన్ను ఆపేశారు. మరి కొన్ని రోజుల తర్వాత ఓటీటీలోకి వస్తే మమ్మల్ని సినిమా చూడకుండా ఎలా ఆపుతారు. పవన్ కల్యాణ్ గారు అందరూ చూసేలాగా మంచి సినిమాలు తీయండి.. మీకైతే చిన్నాపెద్దా అందరూ అభిమానులుండొచ్చు.. అంటూ రితిక్ షేర్ చేసిన వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది.

## పండగ వరకైనా జీతాలు వచ్చేనా ? కుటుంబ పోషణ భారమై..



సత్యమేవ జయతే - మెదక్ౌదక్ : బతుకమ్మ, దసరా పండుగలు దగ్గర పండుతుండగా ఎంపీడీవో కార్యాలయంలో వర్క్ చేసే కంప్యూటర్ ఆపరేటర్లకు , గ్రామ పంచాయతీ కార్మికులు, ఈజీఎస్ ఉద్యోగులు వేతనాల కోసం ఎదురుచూస్తున్నారు. మెదక్, హవేలీ ఘనపూర్ పంచాయతీల్లో పనిచేసే కంప్యూటర్ ఆపరేటర్లు, ఈజీఎస్ ఉద్యోగులు, సిబ్బంది, గ్రామ పంచాయతీల్లో మల్టీపర్పస్ వర్కర్లు కార్మికులు మూడు నెలలుగా వేతనాలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

మూడు నెలలకు వరకు జీతాలు రాకపోవడంతో కార్మికులకు రోజు వారీ జీవనం కష్టమవుతోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాంటిది తక్కువ వేతనంతో పని చేస్తూ ఆలస్యంగా రావడం వల్ల తెలంగాణలో అతి పెద్ద పండుగలు బతుకమ్మ, దసరాకు వేతనాలు రాకపోవడంతో పండుగలు జరుపుకోవడమే కష్టమవుతుందన్నారు.

కొత్త దుస్తులు కొనడానికి కూడా డబ్బులు లేవని అప్పు కూడా దొరకడం లేదని వాపోయారు. ప్రజల అవసరాలకు తోడ్పడే పంచాయతీ కార్మికులను ఆదుకోవాల్సిన ప్రభుత్వమే నిర్లక్ష్యం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## రూ.10వేల లంచం తీసుకుంటు ఏసీబీకి పట్టుబడ్డ టెక్నికల్ అసిస్టెంట్



సత్యమేవ జయతే - మంచిర్యాల మంచిర్యాల : మంచిర్యాల జిల్లా కన్నెపల్లి ఎంపీడీవో కార్యాలయంలో అవుట్ సోర్సింగ్‌లో టెక్నికల్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న అధికారి లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కాడు. ఆదిలాబాద్ అవినీతి నిరోదక శాఖ అధికారులు శనివారం కార్యాలయంపై దాడి చేసి టీఏ బానోత్ దుర్గాప్రసాద్‌ను పట్టుకున్నారు.

మంచిర్యాల జిల్లా కన్నెపల్లి మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన ఒకరు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పశువుల కొట్టాన్ని నిర్మించుకున్నాడు. పెండింగ్ బిల్లు కోసం లబ్ధిదారుడు టీఏను సంప్రదించగా లంచం డిమాండ్ చేశాడు. శనివారం రూ.10వేల లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు దాడి చేసి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుని నగదును స్వాధీనం చేసుకున్నారు. టీఏను కరీంనగర్ ఏసీబీ కోర్టులో ప్రవేశపెట్టినామని , కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఏసీబీ అధికారులు వివరించారు.

## బతుకమ్మ ఘాట్లలో సౌకర్యాలు కల్పించాలి : ఎమ్మెల్యే కూనంనేని



సత్యమేవ జయతే - కొత్తగూడెం కొత్తగూడెం : బతుకమ్మ పండుగ సందర్భంగా చెరువులు, నదులు, కాల్వలకు సంబంధించిన బతుకమ్మ ఘాట్లలో మహిళలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సౌకర్యాలు కల్పించాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అధికారులను ఆదేశించారు. మున్సిపల్ కార్పొరేషన్, గ్రామపంచాయతీ, పోలీసు, నీటిపారుదల, విద్యుత్ తదితర శాఖల అధికారులతో శనివారం ఆయన ఫోన్లో సూచనలు, సలహాలు అందించారు.

ఘాట్లలో ప్రమాదాలు చోటుచేసుకోకుండా అత్యవసర నిర్మాణాలు చేపట్టాలని, విద్యుత్ సౌకర్యం కల్పించాలని, పారిశుద్ధ్యాన్ని మెరుగుపర్చాలని ఆదేశించారు. పోలీసు శాఖ పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని, బతుకమ్మ పండుగను మహిళలు సంతోషంగా జరుపుకునేలా సమన్వయంతో పనిచేసి తగిన ఏర్పాటు చేయాలని సూచించారు.

బతుకమ్మ ఆటలు ఆడే గ్రామ, బస్తీ సెంటర్లలో, దుర్గామాత మండపాలు, పరిసర ప్రాంతాల్లో విద్యుత్, పారిశుధ్యం పనులు ముమ్మరంగా చేపట్టాలన్నారు. జిల్లాకేంద్రంలోని ముర్రేడు వాగు ప్రధాన బతుకమ్మ ఘాట్ అభివృద్ధికి రూ.50లక్షలు మంజూరు చేయించి శంకుస్థాపన చేశామని వివరించారు. త్వరలో పనులు పూర్తవుతాయని కూనంనేని తెలిపారు.

## విజయవాడ హైవేపై నరకం.. ఎల్బీనగర్ నుంచి అబ్దుల్లాపూర్‌మెట్ వరకు ట్రాఫిక్ జామ్



సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. దసరా పండుగకు సొంతూళ్లకు వెళ్లే వారితో ఒక్కసారిగా వాహనాల రద్దీ పెరిగింది. దీంతో ఆర్టీసీ బస్సులు, కార్లు, ఇతర వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. ఈ నేపథ్యంలో చౌటుప్పల్ మార్గంలో హయత్‌నగర్‌లో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. పండుగకు వెళ్లే వాహనాలకు తోడు భారీ వర్షాలు తోడవడంతో ఎల్బీనగర్ నుంచి అబ్దుల్లాపూర్‌మెట్ వరకు వాహనాలు నిలిచిపోయాయి. అదేవిధంగా జిల్లాలకు వెళ్లే బస్సులను దిల్‌సుఖ్‌నగర్ వద్ద మళ్లిస్తుండటంతో ట్రాఫిక్ నిలిచిపోయింది.

భారీ వర్షాల కారణంగా అబ్దుల్లాపూర్‌మెట్ మండలం గౌరెల్లి వద్ద బ్రిడ్జిపై నుంచి వరద ప్రవహిస్తున్నది. దీంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. గౌరెల్లి బ్రిడ్జి వద్ద బారికేట్లు ఏర్పాటు చేసిన పోలీసులు స్థానికులను అప్రమత్తం చేశారు. మరోవైపు ఉప్పల్ చౌరస్తా వద్ద వాహనాలు నెమ్మదిగా ముందుకు సాగుతున్నాయి.

# ఉన్నత విద్యపై నిట్ విద్యార్థుల అవగాహన కార్యక్రమాలు

సత్యమేవ జయతే - హనుమకొండ

హనుమకొండ : ఉన్నత విద్యకు అవకాశాల గురించి పాఠశాల పిల్లలను ప్రేరేపించడం, మార్గనిర్దేశం చేయడం కోసం వరంగల్ నిట్ విద్యార్థులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ, ఉన్నత్ భారత్ అభియాన్ (యూబీఏ) పథకం కింద వికసిత్ భారత్ అనే ఇతివృత్తంతో దేశవ్యాప్తంగా సేవా పర్వ్ 2025ను సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు జరుపుకోవడానికి ఏర్పాట్లు చేస్తోంది.

ఈ విషయంలో ప్రాంతీయ సమన్వయ సంస్థగా, నేషనల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, ఉన్నత్ భారత్ అభియాన్ పథకం కింద శనివారం హనుమకొండ జిల్లాలోని కమలాపూర్ మండలం, దత్తత తీసుకున్న శంబునిపల్లి గ్రామంలో డిజిటల్ అక్షరాస్యత, డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వినియోగం గురించి సీనియర్ సిటిజన్లలో అవగాహన కల్పించారు.

వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించి గ్రామస్తులకు సమాచారాన్ని వ్యాప్తిచేశారు. నిట్ యూబీఏ చైర్‌పర్సన్ ప్రొఫెసర్ సరెల్ల వెంకటేశ్వరరావు, ప్రొఫెసర్ ఎం హీరాలాల్, ప్రొఫెసర్ కోలా ఆనంద్ కిషోర్ పాల్గొని




విద్యార్థులు, సీనియర్ సిటిజన్లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పరిశోధకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, శంభునిపల్లి గ్రామం నుండి పెద్దసంఖ్యలో ప్రజలు, పాఠశాల పిల్లలు, గ్రామ సర్పంచ్ రవీందర్‌రెడ్డి, గ్రామ కార్యదర్శి సహస్రరెడ్డి, శివ పాల్గొన్నారు.

# పేదరికాన్ని పెంచిన నయా ఉదారవాదం

గత మూడు దశాబ్దాలుగా అమలు జరుగుతున్న నయా ఉదారవాద విధానాల ఫలితంగా మూడవ ప్రపంచ దేశాలలోని కోట్లాది మంది ప్రజలు పేదరికం నుంచి బైటపడ్డారంటూ ప్రపంచ బ్యాంకు, ఆ యా ప్రభుత్వాలు గొప్పలు చెప్పుకుంటున్నాయి. మీడియా యావత్తు ఈ ప్రచారంతో హెూరెత్తిపోతోంది. 2022-23 నాటికి భారతదేశంలో కేవలం 5 శాతం మంది మాత్రమే పేదలు ఉన్నారని, మన దేశం దాదాపుగా పేదరికం ఏమీలేని దేశంగా మారిందని ఈ ఏడాది మొదట్లో నీతి ఆయోగ్ ప్రకటించింది. ఐతే, ప్రజలు పొందగలుగుతున్న పౌష్టికాహారపు గణాంకాలు మాత్రం గత మూడు దశాబ్దాల కాలంలో ఆకలిగొన్నవారు విపరీతంగా పెరుగుతున్నారని సూచిస్తున్నాయి. కనీస స్థాయిలో అవసరమైన శక్తినిచ్చే ఆహారాన్ని, మాంసకృతులను పొందలేక పోతున్నవారు పట్టణాలలో గాని, గ్రామాలలో గాని మూడింట రెండొంతులకు పైనే ఉన్నారని ఆ వివరాలు సూచిస్తున్నాయి. ఇక 125 దేశాలకు చెందిన ప్రపంచ ఆకలి సూచికలో భారతదేశం 111వ స్థానంలో అట్టడుగున ఉంది. ఆరోగ్యానికి సంబంధించి కొన్ని సూచికలలో మెరుగుదల ఉన్నా, మరికొన్ని క్షీణించాయి.ప్రభుత్వం అధికారికంగా ప్రకటిస్తున్న లెక్కల్ని నిజమని నమ్మేవారు కొందరు 'పేదరికమే తగ్గిపోతున్నప్పుడు ఆకలి పెరుగుతోందని ఎలా చెప్పగలం' అని అడుగుతున్నారు. కాని నిజానికి ఈ ప్రశ్న అటు నుంచి ఇటు అడగాలి. 'ఆకలి పెరుగుతున్నప్పుడు పేదరికం తగ్గిపోయిందని ఎలా చెప్పుకోగలం?

ఆకలికి సంబంధించిన గణాంకాలు నేరుగా సేకరించినవి. వాటిని సరైనవో కావో నిర్ధారించడం కూడా తేలికే. కాని పేదరికం గురించి వేసిన అంచనాలు అలా కాదు. ప్రభుత్వ లెక్కలు తర్క విరుద్ధంగా, పారదర్శకత లేనటువంటి పద్ధతులను అనుసరించి రూపొందించినవి. అందుచేత పేదరికం తగ్గిపోయినట్టు చెప్పుకునే లెక్కలు విశ్వసనీయత లేనివి. ఈ బూటకపు అంచనాల పద్ధతికి ప్రపంచ బ్యాంకు ఆమోదం కూడా ఉంది. అందుకే ఆ సంస్థ కూడా పేదరికం తగ్గిపోయిందంటూ ఆ పలుకులే వల్లిస్తోంది. ప్రభుత్వం అధికారికంగా అనుసరిస్తున్న పద్ధతులు విశ్వసనీయమైనవి కావు అని ఎలా చెప్పగలుగుతున్నాం? కొన్ని సంవత్సరాలుగా దారిద్ర్యరేఖను నిర్ధారించడంలో తక్కువ అంచనాలు వేయడం జరుగుతోంది. కనీస పౌష్టికాహార స్థాయిని క్రమంగా తగ్గించి వేస్తూ వచ్చారు. పేదరికం స్థాయిని కొలిచే ప్రమాణం స్థిరంగా కొనసాగినప్పుడే కొన్ని సంవత్సరాల కాలంలో పేదరికం తగ్గుతోందా లేక పెరుగుతోందా అన్నది అంచనా సక్రమంగా చేయగలుగుతాం. కాని పేదరికాన్ని కొలిచే ప్రమాణాన్ని కూడా తగ్గించివేస్తూ వుంటే అప్పుడు పేదరికం నిజంగా తగ్గిందో లేక పెరిగిందో నిర్ధారించడం ఎలా సాధ్యం? ఉదాహరణకు ఒక స్కూలులో ఉత్తీర్ణులవుతున్న విద్యార్థులు శాతం 55 శాతం నుండి 95 శాతానికి పెరిగిందని ప్రకటించారనుకుందాం. దానిని బట్టి స్కూలు బోధనా సామర్థ్యం అమాంతం పెరిగిపోయిందనుకోలేం. స్కూలులో కనీసం పాసు మార్కులు 50గా ఉన్నది 15కి తగ్గించారనుకుంటే అప్పుడు 95 శాతం ఉత్తీర్ణత నిజమైన అంచనా అవుతుందా! కనీసం పాసు మార్కులను యథాతథంగా 50 దగ్గర కొనసాగించినప్పుడే గత సంవత్సరంతో పోల్చి ఈ ఏడాది ఉత్తీర్ణత పెరిగిందో లేక తగ్గిందో పోల్చి చెప్పగలం.

పై ఉదాహరణలో కనీస ఉత్తీర్ణతకు నిర్దేశించిన మార్కులను తగ్గించినట్టే ప్రభుత్వం కూడా కనీసం అవసరమైన పౌష్టికాహార విలువలను తగ్గించి వేసింది. 1973-74 నాటికి పట్టణాల్లో 2100 క్యాలరీలు, గ్రామాల్లో 2200 క్యాలరీలు తలసరి శక్తినిచ్చే ఆహారం పొందాలన్నది ప్రతి ఒక్కరికీ ప్రమాణంగా నిర్ణయించారు. అంతకు తగ్గితే పౌష్టికాహార లోపం ఉన్నట్టు పరిగణించారు. కాని నాలుగు దశాబ్దాలు గడిచాక చాలా రాష్ట్రాల్లో 1700 క్యాలరీల శక్తినిచ్చే ఆహారం పొందగలిగితే పౌష్టికాహార లోపం లేనట్టుగా లెక్కించడం అమలులోకి వచ్చింది. టెండూల్కర్ కమిటీ సిఫార్సులు ఆ విధంగా ఉన్నాయి. ఇప్పుడు కూడా నీతి ఆయోగ్ ఆ సిఫార్సులనే ప్రాతిపదికగా తీసుకుంటోంది. ఆహారంలో



మాంసకృతులది కూడా ఒక ముఖ్యమైన భాగం. అది మరీ తగ్గిపోతోంది.

2011-12లో గుజరాత్‌లో నెలకు రూ.932 కన్నా తక్కువ తలసరి ఆదాయం కలిగిన వారిని దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నట్టు లెక్కించారు. ఆ లెక్కన గుజరాత్‌లో ఆ ఏడాది 21.9 శాతం దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నారు. కాని రూ.932 కనీస తలసరి ఆదాయం ప్రాతిపదికన లెక్కిస్తే తలా 1670 క్యాలరీల శక్తిగల ఆహారం మాత్రమే పొందగలరు. అదే 2200 క్యాలరీల శక్తినిచ్చే ఆహారం పొందాలంటే నెలకు కనీస ఆదాయం రూ.2000 ఉండాలి. ఆ లెక్కన చూస్తే 2011-12లో గుజరాత్ జనాభాలో 87 శాతం దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నట్టు తేలింది.

అదే గ్రామీణ పంజాబ్‌లో 7.71 శాతం దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నట్టు ప్రకటించారు. కాని ఆ ప్రాతిపదికన పొందగలుగుతున్నది 1800 క్యాలరీల ఆహారం మాత్రమే. 2200 క్యాలరీల ప్రాతిపదికన లెక్కిస్తే పేదరికం 38 శాతం ఉన్నట్టు తేలింది. 2009లో పుదుచ్చేరి గ్రామీణ ప్రాంతంలో పేదరికం కేవలం 0.2 శాతం (అంటే దాదాపు పేదరికం ఏమీ లేనట్టే అనుకోవాలి) ఉన్నట్టు ప్రకటించారు. అప్పుడు ఉపయోగించిన ప్రమాణాలను బట్టి చూస్తే కనీస పౌష్టిక ఆహార లభ్యత 1040 క్యాలరీలుగా మాత్రమే ఉంది. అది దాదాపు అర్ధాకలితో బతకడమే. 2200 క్యాలరీల ప్రమాణం ప్రకారం లెక్కిస్తే పుదుచ్చేరిలో 50 శాతం పేదరిక రేఖకు దిగువన ఉన్నట్టు తేలింది. పుదుచ్చేరిలో తీసుకున్న 1040 క్యాలరీల కనీస ప్రమాణం కన్నా తక్కువ స్థాయి ఆహారం పొందుతున్న వారు ఎవరూ లేరు. ఎందుకంటే అంతకన్నా తక్కువ ఆహారం పొందితే వారు జీవించి వుండడం అసాధ్యం. పట్టణ ప్రాంతాలను పరిశీలించినా ఇదే ధోరణి కనపడుతుంది.నీతి ఆయోగ్ 2023-24లో దేశంలో దారిద్ర్య రేఖకు దిగువన కేవలం 5 శాతం మాత్రమే ఉన్నారని ప్రకటించింది. దానికి ప్రాతిపదిక టెండుల్కర్ కమిటీ సిఫార్సులు. ఆ కమిటీ నిర్దేశించిన ప్రమాణాలను 2023-24 నాటి ధరలకు అనుగుణంగా సవరించారు. ఆ ప్రాతిపదికన గ్రామీణ ప్రాంతాలలో కనీస తలసరి రోజు ఆదాయం రూ.57, పట్టణ ప్రాంతాలలోనైతే రూ.69 పొందగలిగితే దారిద్ర్య రేఖకు ఎగువన ఉన్నట్టు పరిగణించారు. అందులో ఆహారం నిమిత్తం ఖర్చు కింద గ్రామాల్లో రూ.26.60, పట్టణాల్లో రూ.27.00, ఆహారేతర ఖర్చుల కింద గ్రామాల్లో రూ.30.40, పట్టణాల్లో రూ.42 చొప్పున లెక్కించారు. గ్రామాల్లో ఆహారం నిమిత్తం నిర్దేశించిన ఖర్చు రూ.26.60తో కేవలం 1.3 లీటర్ల మంచి నీరు మాత్రం కొనుక్కోవచ్చు. ఇక ఆహారానికి ఖర్చు చేయడానికి ఏమీ మిగలదు (పేదలు నాజానికి బాటిళ్లలో తాగునీరు కొనరు. ఆహారం కోసం చేసిన కేటాయింపు ఎంత హీనంగా ఉందో చెప్పడానికి మాత్రమే ఈ ఉదాహరణ.) ఇక రోజువారీ ఆహారేతర ఖర్చులు ఉంటే అద్దె, రవాణా ఖర్చు, వైద్యం, నిత్యం ఉపయోగించే ఇతర సరుకులు %-% వంటి అవసరాలను తీర్చడానికి గ్రామాల్లో రూ.30.40, పట్టణాల్లో రోజుకి రూ.42.00 సరిపోతాయని ఎవరైనా అనుకుంటే వాళ్లు వాస్తవికతతో బొత్తిగా సంబంధం లేకుండాపోయిన వారై వుండాలి. కాని మన అధికారిక అంచనాలు రూపొందించిన వారు ఆ బాపతే. పేదరిక ప్రమాణాలుగా వారు పరిగణిస్తున్నవి నిజానికి నిష్ట దరిద్రానికి, ఆర్ధాకలితో చస్తూ బతుకుతున్నవారికి వర్తించే ప్రమాణాలు. గ్రామాల్లో 6.6 శాతం, పట్టణాల్లో 1.6 శాతం జనాభా నేడు మనుషులుగా బతకలేని హీనస్థితిలో కొనఊపిరులతో ఉన్నారు. ఈ రెండింటి సగటు 5 శాతం అయింది. దానిని నీతి ఆయోగ్ దారిద్ర్యరేఖ అని అంటోంది. కనీస పౌష్టికాహారం పొందగలిగే స్థాయి దీనికన్నా కనీసం రెండున్నర, మూడు రెట్లు ఉంటుంది. రాబోయే రెండు, మూడేళ్లలో దారిద్ర్యమే లేకుండా చేస్తాం అని ప్రకటిస్తున్నారు. అంటే అప్పటికి కనీస ప్రమాణాలను ఇంకా తగ్గించనున్నారని మనం అనుకోవాలి. ఇక అంతకంటే తక్కువ స్థాయిలో ఆహారం పొందితే బతకడం అసాధ్యం అవుతుంది. కనుక దరిద్రులు అనే వారు ఉండరు అధికారుల లెక్కల్లో.దగడిచిన మూడు దశాబ్దాల కాలంలో వాస్తవానికి పేదరికం గణనీయంగా పెరిగింది. 2200 క్యాలరీలు (గ్రామాల్లో), 2100 క్యాలరీలు (పట్టణాల్లో) శక్తినిచ్చే ఆహారాన్ని పొందలేని వారు 1993-94లో 58.5 శాతం గ్రామాల్లో, 57 శాతం పట్టణాల్లో ఉన్నారు. 2004-05 సంవత్సరం నాటికి వారు 69.5 శాతం గ్రామాల్లో, 65 శాతం పట్టణాల్లో అయ్యారు. ఆ ఏడాది కరువు సంవత్సరం. అందుచేత తర్వాత కొంత మెరుగుపడింది. ఐనా 2011-12 నాటికి 67 శాతం గ్రామాల్లో, 62 శాతం పట్టణాల్లో పౌష్టికాహారం పొందలేని వారున్నారు. 2017-18 పౌష్టికాహార లభ్యత గణాంకాలకు విడుదల చేయకుండా తొక్కిపెట్టారు. ఐనా 2011-12 తో పోల్చి ఆహారం కోసం చేసిన ఖర్చును, దానికి లభించే ఆహారపు క్యాలరీలను లెక్కిస్తే గ్రామీణ ప్రాంతంలో దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నవారి సంఖ్య 80 శాతం పైబడి వుంది. పట్టణాల్లో పరిస్థితి 2011-12 నాటి స్థితిలోనే కొనసాగుతోంది. 2023-24కి సంబంధించి పూర్తి గణాంకాలు ఇంకా వెలువడలేదు. కాని కరోనా ప్రభావం కూడా పరిగణనలోకి తీసుకుంటే దారిద్ర్య రేఖకు దిగువన ఉండేవారి సంఖ్య మరింత పెరుగుతుందే తప్ప తగ్గే అవకాశం లేదు.ఇటువంటి తప్పుడు ప్రకటనలు ప్రపంచబ్యాంకు గాని, ఆయా ప్రభుత్వాలు గాని ఇవ్వడానికి కారణం వారు అనుసరించిన తప్పుడు తర్కమే. మొదట్లో వారు దారిద్ర్యరేఖ ప్రమాణాన్ని సరిగ్గానే తీసుకున్నారు. కాని ఆ తర్వాత ఆ దారిద్ర్యరేఖను ప్రతీ ఏటా అంచనా వేసేటప్పుడు పౌష్టికాహార ప్రమాణాలను లెక్కలోకి తీసుకోకుండా పక్కనబెట్టారు.

సత్యమేవ జయతే

ఆదివారం 28 సెప్టెంబర్ 2025

# త్రికోటేశ్వర స్వామి



**పరమేశ్వరుడు జ్ఞానోపదేశం ఇచ్చిన పవిత్ర పుణ్యక్షేత్రమే కోటప్పకొండ. సృష్టికర్త బ్రహ్మదేవునికే జ్ఞానోపదేశం ఇచ్చిన ప్రదేశంగా యుగయుగాల నుంచి ఖ్యాతిచెందింది. 'చేదుకో కోటయ్య.. మమ్మాదుకోవయ్యా...' అంటూ యల్లమంద కోటయ్యగా ప్రజల పూజలందుకొనే త్రికోటేశ్వరస్వామి వారి దేవాలయం గుంటూరు జిల్లా నరసరావు పేట సమీపంలోని కోటప్పకొండ గ్రామంలో ఉంది. మహాశివరాత్రి పర్వదినాల్లో అత్యంత రద్దీగా భక్తజనంతో నిండిపోతుంది.**

### దేవాలయ చరిత్ర

దీనికి కచ్చితమైన ఆధారాలేమి లేకపోయినప్పటికీ శాసనాల ఆధారంగా ఈ ఆలయాన్ని క్రీ.శ 1172లో నిర్మించినట్లు చరిత్ర చెబుతుంది. ఈ ప్రాంతాన్ని పాలించిన రాజులలో ఒకరైన విజయనగర చక్రవర్తి శ్రీ క ృష్ణదేవరాయలు భూరి విరాళాలు ఇచ్చారని శాసనాలు తెలుపుతున్నాయి. కోటప్ప కొండ ఎత్తు 1587 అడుగులు. త్రికోటేశ్వర స్వామి ఆలయం 600 అడుగుల ఎత్తులో ఉంది. ఈ కొండను ఏ కోణం నుంచి చూసిన మూడు శిఖరాలు కనబడుతుంటాయి. అందుకే దీనికి త్రికూటాచలమనే పేరు వచ్చింది. ఈ మూడు శిఖరాలను బ్రహ్మ, విష్ణు, రుద్ర రూపాలుగా భావిస్తారు.

### పురాణ కథనం

శివుడు దక్ష యజ్ఞాన్ని భగ్నం చేసిన తరువాత బాలదక్షిణామూర్తి అవతారంలో బాలునిగా మారి కైలాసంలో కఠిన తపస్సును ఆచరిస్తూంటాడు. ఆ సమయంలో బ్రహ్మ దేవతలందరితోను కలిసి దక్షిణామూర్తిని సందరిస్తాడు. స్వామి వారిని మాకు జ్ఞానబోధ చేయమని వేడుకుంటారు. అప్పుడు పరమేశ్వరుడు త్రికూటాచలానికి వస్తే జ్ఞానాన్ని ఇస్తానని చెప్తాడు. అప్పుడు బ్రహ్మతో పాటు ఇతర దేవతలందరు కూడా త్రికూటాచలానికి వస్తారు అప్పుడు శివుడు త్రికూట కొండపైనే వెలసి వారందరికి జ్ఞానోపదేశాన్ని బోధిస్తాడు. ఆ ప్రదేశంలో ఉన్న గుడికే పాత కోటప్పగుడి అని పేరు. ఆలయం లోపలి లింగం కేవలం ఒక్క అడుగు మాత్రమే ఉంటుంది. గుడి ఉన్న శిఖరాన్ని రుద్ర శిఖరమని, పక్కన ఉన్న శిఖరాన్ని విష్ణు శిఖరమని అంటారు.దక్ష యజ్ఞం సమయంలో హవిస్సును స్వీకరించిన పాపం పోవడానికి విష్ణువు ఈ శిఖరం పై తపస్సు ఆచరిస్తాడు. అప్పుడు శివుడు ప్రత్యక్షమై త్రిశూలంతో నేల మీద పొడుస్తాడు. అలా పొడిచినప్పుడు ఏర్పడ్డ రంధ్రాల నుంచి వచ్చిన జలాన్ని స్వీకరించి స్నానమాచరిస్తే సకల పాపాలు తొలుగుతాయని చెప్తాడు. విష్ణువు శివుడు చెప్పిన విధంగా చేసి తన పాపాలను పోగొట్టుకుంటాడు. ఆ విధంగా ఇక్కడ వెలసిన శివున్ని పాపవినాశనేశ్వరుడనే పేరుంది. రుద్ర శిఖరానికి నైరుతి భాగంలో ఉన్న శిఖరానికి బ్రహ్మ శిఖరమని పేరు. రుద్రవిష్ణు శిఖరాలపై స్వయంభువుగా లింగాలు వెలిశాయి. కానీ బ్రహ్మ శిఖరం పై ఏమి లేకపోవడంతో బాధపడిన బ్రహ్మ శివుని కోసం తపస్సు చేసి లింగావిర్భవం అయ్యేటట్లు చేస్తాడు.

ఈ ప్రదేశానికి తూర్పున మునిమంద/ ఎల్లమంద అనే పేర్లు గల చిన్న పల్లెటూరు ఉంది. ముందుగా బ్రహ్మదిదేవతలంతా ఈ ప్రదేశంలో ఉన్నారని అందుకే ఈ ప్రాంతానికి ఆ పేరు వచ్చిందని ప్రశస్తి. బ్రహ్మ శిఖరం మీద ఉన్న లింగానికే కొత్త కోటప్పకొండ అని పేరు.

### మహాభక్తురాలు.. ఆనందవల్లి..

స్థలపురాణం ప్రకారం శివభక్తుడైన సాలంకయ్యకు శివఅనుగ్రహంతో ఐశ్వర్యం లభిస్తుంది. పరమేశ్వరుడు కొన్ని రోజుల పాటు జంగమదేవర రూపంలో అతని ఇంటికి వచ్చేవాడు. కొన్నాళ్లకు కనిపించలేదు. దీంతో సాలంకయ్య నిరాశ చెందాడు. ఆ సమయంలోనే ఒక దంపతులకు ఆనందవల్లి అనే పాప జన్మించింది. పెరిగేకొద్ది శివునిపై భక్తి పెంచుకొని శైవగీతాలు ఆలపించేది. కొంతకాలం అనంతరం తపస్సు చేయడంతో స్వామి ప్రత్యక్షమయ్యారు. ఆనందవల్లి ప్రతిరోజూ రుద్రాచలానికి వచ్చి శివలింగానికి పూజలు నిర్వహించేది. ఈ సంగతి తెలుసుకున్న సాలంకయ్య తనకు కూడా శివదర్శనం ఇప్పించాలని కోరాడు. అయితే ఆమె అంగీకరించక శివుని ఆరాధనలో కొనసాగింది. ఒక రోజు అభిషేకం కోసం జలం తీసుకువెళు తుండగా నీటి కొరకు ఒక కాకి బిందె మీద వాలింది. దీంతో ఆగ్రహించి కాకులు ఇక్కడకు రాకూడదని శాపం పెట్టింది. ఇప్పటికీ కాకులు ఈ క్షేత్రంలో రాకపోవడం విశేషం. ఆమె భక్తికి మెచ్చిన పరమేశ్వరుడు ఆమెను కుటుంబజీవితం కొనసాగించమని బ్రహ్మచారిణిగా ఉన్న ఆమెను గర్భవతిగా మారుస్తాడు. అయినా ఆమె శివారాధన చేయడం మానలేదు. ఆమె భక్తికి మెచ్చిన ఈశ్వరుడు ప్రత్యక్షమై తానే ఆమె వెంట వచ్చి పూజలు స్వీకరిస్తానని అయితే ఇంటికి వెళ్లే సమయంలో తిరిగి చూడకుండా వెళ్లాలని ఆజ్ఞాపిస్తాడు. ఆనందవల్లి కొండ మెట్లు దిగుతూ ఒక చోట కుతూహలం కొద్దీ వెనక్కు తిరిగి చూడటంతో స్వామి వెంటనే అక్కడ వున్న గుహలో లింగరూపం ధరించాడు. ఆనందవల్లికి కుమారుడు జన్మించాడు. తాను వెనక్కు తిరిగిచూడటంపై వల్లి బాధపడింది. మరణానికి సిద్ధం కావడంతో పరమేశ్వరుడు ప్రత్యక్షమవుతాడు. ఆ సమయంలో బాలుడు కూడా అద ృశ్యమవుతాడు. ఇదంతా శివమాయ అని ఆనందవల్లి గ్రహిస్తుంది. అనంతరం శివునిలో ఆమె ఐక్యమైంది.మహాశివరాత్రి సందర్భంగా ప్రభల ప్రదర్శన అత్యంత వైభవంగా సాగుతోంది. జంగమయ్య చిత్రాలతో చిన్న ప్రభల నుంచి భారీ ఎత్తున ప్రభలను వూరేగింపుగా తీసుకువస్తారు. కొన్ని ప్రభలు యాభై అడుగుల కంటే ఎక్కువ ఎత్తు ఉండటం విశేషం. గతంలో ఎడ్లబండ్లలో తీసుకువచ్చేవారు. ప్రస్తుతం ట్రాక్టర్లను ఎక్కువగా వినియోగిస్తున్నారు.

### దర్శన వేళలు

ఉదయం ఆరు గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు, మళ్లీ మధ్యాహ్నం మూడు గంటల నుంచి రాత్రి ఎనిమిది గంటల వరకు ఉంటుంది. స్వామివారికి అర్చన, ఉచిత దర్శనం సమయంలో తీసుకుంటే రూ.5 టికెట్ తీసుకోవాల్సి ఉంటుంది. ఇది కాకుండా ప్రత్యేక దర్శనం రూ.75, అష్టోత్రం రూ.100, అభిషేకం దంపతులకు మాత్రమే రూ.200, పంచ హారతి ఒక్కొక్కరికి రూ.100, పిల్లలకు అన్నప్రాసన చేయిస్తే రూ.150, అక్షరాభ్యాసం చేయిస్తే రూ.150 వీటితో పాటు వాహన పూజలు చేయించుకోవచ్చు. నవగ్రహ పూజ, శనిత్రయోదశి సందర్భాల్లో రూ.200 చెల్లించి పూజలు చేయించుకోవాలి. శాంతి యాదశాల పూజకు రూ.1116లు, మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం (ఒకే కుటుంబానికి) రూ.1116లు చెల్లించాల్సి ఉంటుంది. మూలవిరాట్ అభిషేకం పర్వదినాల్లో అయితే రూ.400 చెల్లించాలి. ఇవి కాకుండా ప్రత్యేక స్కీములు ద్వారా కూడా స్వామివారికి పూజలు నిర్వహిస్తారు. జీవితకాల అభిషేకం (పదేళ్లు) రూ.2116లు, జీవిత కాల అష్టోత్రం (10 ఏళ్లు) రూ.1116లు, నిత్య గోత్రనామ పథకం ఏడాదికి రూ.1116లు చెల్లించాలి. కొండ వద్ద వసతిగ ృహాలు ఉన్నాయి. ఆనందవల్లి అతిథిగ ృహంలో గదికి రూ.250 చెల్లించాలి. తోట వారి అతిథిగ ృహంలో అయితే రూ.300, నంది అతిథిగ ృహంలో రూ.750 చొప్పున రుసుములు చెల్లించాల్సి ఉంది. పర్యాటక క్షేత్రం కోటప్పకొండ పర్యావరణ పర్యాటక క్షేత్రంగానూ అభివ ృద్ధి చెందుతోంది. సభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావు పర్యాటక క్షేత్ర అభివ ృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్నారు. ఇప్పటికే భక్తుల కోసం బోట్ షికారు, టాయ్ ట్రైన్, బోట్ షికారు కోసం కాళింది మడుగు, పిల్లలు ఆడుకోవడానికి వీలుగా ఆట వస్తువులతో ఏర్పాటు చేసిన పిల్లల రాజ్యం, అక్వేరియం ప్రత్యేకంగా ఆకర్షణలుగా నిలుస్తున్నాయి. త్వరలో తీగమార్గం రాబోతోంది. కార్తీక మాసం అనగానే సహజంగానే వనభోజనాలు ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకుంటారు. అనేక పట్టణాల నుంచి, పిల్లల నుంచి పాఠశాలల విద్యార్థులను కార్తీక మాసంలో ఇక్కడ క్షేత్రానికి తీసుకువచ్చి అన్ని చూపించి భోజనాలు ఆయా పాఠశాలల యాజమాన్యాలే ఏర్పాటు చేస్తున్నాయి. ఇవికాకుండా కొండ కింద అన్ని సామాజిక వర్గాలకు అన్నదాన సత్రాలు ఉన్నాయి. ఇక్కడ ఈ సత్రాలకో ప్రత్యేకత ఉంది. గతంలో అయితే పండుగల సమయంలోనే ఉచిత భోజనం ఉంది. ఇప్పుడు భక్తులు ముందుగా వచ్చి చెబితే నిత్యం భోజన ఏర్పాట్లు చేస్తున్నారు.విజయవాడ, గుంటూరు వైపు నుంచి వచ్చే యాత్రికులు చిలకలూరిపేట మీదుగా, నరసరావుపేట మీదుగా కూడా కోటప్పకొండకు చేరుకోవచ్చు. సత్తెనపల్లి, పెదకూరపాడు ప్రాంతాల భక్తులు నరసరావుపేట మీదుగానే కోటప్పకొండకు చేరవచ్చు. మాచర్ల, గురజాల, కారంపూడి యాత్రికులు కూడా నరసరావుపేట మీదుగా కోటప్పకొండకు వెళ్లే మార్గం ఉంది.

# కాణిపాకం-వినాయకుడు

**సత్య ప్రమాణాలకు నెలవుగా.. అసత్యాలు చెప్పేవారికి సింహస్వప్నంగా చిత్తూరు జిల్లా కాణిపాకం- శ్రీ వరసిద్ధి వినాయకుని ఆలయం భాసిల్లుతోంది. కాణిపాకం వద్ద బహుదా నది ఒడ్డున ఈ ఆలయం ఉంది. సర్వమత ఆరాధ్యుడుగా కాణిపాకం వరసిద్ధి వినాయకుడు పూజలందుకుంటున్నారు. ఈ స్వామికి హిందువులే కాదు. ఇతర మతస్థులూ మొక్కులు తీర్చుకుంటారు. ముఖ్యంగా స్వామివారి దర్శనార్థం నిత్యం వందల సంఖ్యలో ముస్లింలు రావడం విశేషం. దేవుడు ఒక్కడే అన్న నిదర్శనం ఇక్కడ కనిపిస్తుంది. స్వామివారి బ్రహ్మోత్సవాల్లో సైతం ఇతర మతస్థులు పాల్గొంటారు. క్షేత్రచరిత్ర/ స్థలపురాణం: సుమారు 1,000 ఏళ్ల కిత్రం ఈ ఆలయ నిర్మాణం జరిగినట్టు చారిత్రక ఆధారాలున్నాయి. పూర్వం విహారపురి అనే గ్రామంలో ధర్మాచరణ పరాయణులైన ముగ్గురు గుడ్డి, మూగ, చెవిటి వాళ్లుగా జన్మించారు. కర్మఫలాన్ని అనుభవిస్తూ.. ఉన్న పొలాన్ని సాగు చేసుకొంటూ జీవించేవారు. ఒక దశలో ఆ గ్రామం కరవు కాటకాలతో అల్లాడింది. గ్రామస్థులకు కనీసం తాగేందుకు గుక్కెడు నీళ్లు కూడా దొరకని దుస్థితి నెలకొంది. కరవును జయించాలని సంకల్పించిన ముగ్గురు సోదరులు తమ పొలంలో ఉన్న ఏతం బావిని మరింత లోతు చేయాలనుకున్నారు. ఆ మేరకు బావిలో తవ్వుతుండగా ఓ పెద్ద బండరాయి అడ్డుపడింది. దాన్ని తొలగించే యత్నంలో పార రాయికి తగిలి రాయి నుంచి రక్తం చిమ్మింది. రక్తం అంగవైకల్య సోదరులను తాకగానే.. వాళ్ల వైకల్యం తొలగింది. జరిగిన ఈ విచిత్రాన్ని తెలుసుకున్న గ్రామస్థులు ఆ స్థలానికి వచ్చి బావిని పూర్తిగా తవ్వి పరిశీలించారు. బావిలో 'గణనాథుని' రూపం కన్పించింది. గ్రామస్థులు భక్తిశ్రద్ధలతో దాన్ని పూజించి స్వామివారికి కొబ్బరికాయలు సమర్పించారు. స్వామికి గ్రామస్థులు సమర్పించిన కొబ్బరికాయల నీరు 'కాణి'భూమి( కాణి అంటే ఎకరం పొలం అని అర్థం) మేర పారింది. అప్పట్నుంచి విహారపురి గ్రామానికి 'కాణిపారకరమ్' అన్న పేరు వచ్చింది. కాలక్రమంలో అదే 'కాణిపాకం'గా మారిందని ప్రశస్తి.**



కాణిపాకం వరసిద్ధి వినాయకుడు సత్య ప్రమాణాల దేవుడిగానూ ప్రసిద్ధికెక్కారు. స్వామివారి ఎదుట ఎవరైనా తప్పుడు ప్రమాణం చేస్తే.. వారిని స్వామియే శిక్షిస్తాడని భక్తుల ప్రగాఢ విశ్వాసం. వ్యసనాలకు బానిసలైన వారు (తాగుడు, దురలవాట్లు) స్వామివారి ఎదుట ప్రమాణం చేస్తే వాటికి దూరం అవుతారని భక్తుల నమ్మకం. అసెంబ్లీలో సైతం రాజకీయ నేతలు 'కాణిపాకం'లో ప్రమాణం చేద్దామా? అని సవాల్ విసురుకోవడం స్వామి మహిమను చెప్పకనే చెబుతోంది..!

నిత్యం పెరిగే స్వామి: వరసిద్ధి వినాయకుడు నిత్యం పెరుగుతున్నాడు. దీనికి ప్రత్యక్ష నిదర్శనం ఉంది. యాభై ఏళ్లనాటి వెండి కవచం ప్రస్తుతం స్వామివారికి సరిపోవడం లేదు. 2002 సంవత్సరంలో భక్తులు స్వామివారికి విరాళంగా సమర్పించిన వెండి కవచం సైతం ప్రస్తుతం స్వామివారికి ధరింపచేయడం సాధ్యం కావడం లేదు.

కాణిపాకం శివ-వైష్ణవ క్షేత్రంగా భాసిల్లుతోంది. ప్రధాన గణనాథుని ఆలయం దగ్గర్నుంచి అనుబంధ ఆలయ నిర్మాణాలకు సంబంధించి విశిష్ట పురాణ ప్రాధాన్యం ఉంది. ఒకే చోట వరసిద్ధి వినాయకస్వామి ఆలయం, మణికంఠేశ్వర, వరదరాజులు, వీరాంజనేయ స్వామి వారి ఆలయాలున్నాయి.

బ్రహ్మహత్యా పాతక నివారణార్థం: స్వయంభువు వరసిద్ధి వినాయకస్వామి గుడికి వాయువ్య దిశగా ఉన్న మణికంఠేశ్వరస్వామి ఆలయం ప్రధాన ఆలయానికి అనుబంధ నిలయం. దీన్ని 11 వ శతాబ్దంలో చోళరాజు కుళొత్తుంగ మహారాజు నిర్మించినట్టు చారిత్రక ఆధారాలున్నాయి. బ్రహ్మహత్యా పాతక నివ ృత్తి కోసం శివుడి ఆజ్ఞ మేరకు ఈ ఆలయం నిర్మించారట! అద్భుత శిల్పకళ ఈ ఆలయం సొంతం. ఇక్కడ మహాగణపతి, దక్షిణామూర్తి, సూర్యుడు, షణ్ముఖుడు, దుర్గాదేవి విగ్రహాలు ప్రతిష్ఠించారు. ఆలయ గాలి గోపురం, ప్రాకార మండపాల్లో శిల్పకళ ఉట్టిపడే దేవతామూర్తుల ప్రతిమలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటాయి. లోపల మరగదాంబిక అమ్మవారి గుడి ఉంది. ఇక్కడ సర్పదోష నివారణ పూజలు చేస్తారు. ఏటా అమ్మవారి ఆలయంలో విజయదశమి వేడుకలు ఘనంగా నిర్వహిస్తారు.

దక్షిణామూర్తికి ప్రత్యేక పూజలు: మణికంఠేశ్వరస్వామి ఆలయంలో ప్రతి గురువారం దక్షిణామూర్తికి ప్రత్యేకపూజలు నిర్వహిస్తారు. ప్రత్యేక అభిషేకం, అర్చనలు చేస్తారు.

సర్పదోష పరిహారార్థం.. వరదరాజస్వామి ఆలయ నిర్మాణం

స్వయంభు వరసిద్ధి వినాయకస్వామి ఆలయానికి వరదరాజస్వామి ఆలయ నిర్మాణం జరిగింది. గణనాథుని ఆలయానికి ఎదురుగా ఉన్న ఈ ఆలయ నిర్మాణానికి సంబంధించి పురాణాల్లో ఓ కథ ప్రచారంలో ఉంది. జనమేజయ మహారాజు చేపట్టిన సర్పయాగ దోష పరిహారానికిగానూ శ్రీ మహావిష్ణువు ఆజ్ఞ మేరకు ఇక్కడ వరదరాజస్వామి ఆలయం నిర్మితమైనట్టు చెబుతారు. ఆలయంలోని మూలవిరాట్ ఆకారంలో సుందరశిల్ప కౌశల్యం ఉట్టిపడుతుంది. ఆలయంలో నిత్యం సత్యనారాయణస్వామి వ్రతం నిర్వహిస్తుంటారు.

పంచామ ృతాభిషేకం టిక్కెట్ ధర: రూ. 550

సేవాఫలితం: స్వామివారిని పంచామ ృతాలతో అభిషేకం చేయడం పుణ్యఫలం. ఈ సేవల్లో పాల్గొనడం వలన అన్ని కష్టాలు తొలగుతాయి.

గణపతి హెూమం టిక్కెట్ ధర: 500

సేవాఫలితం: 'కలౌ చండీ వినాయకః' అంటే ఈ కలియుగమున పిలవగానే పలికే దేవతలు.. చండి(దుర్గా), గణపతి. మన దైనందిన జీవితంలో ఎన్నో విఘ్నాలు, ప్రతి పనికి పోటీ, ఏదో ఒక ఆటంకం జరగవచ్చు. అన్ని విఘ్నాలను అధిగమించాలి. అంటే గణపతిని అగ్నియుక్తంగా పూజించాలి. స్వామివారి సన్నిధిలో గణపతి హెూమం చేసుకోవడం వల్ల విఘ్నాలు తొలగిపోతాయి. సకల శుభాలు కలుగుతాయి.

గణపతి మోదకపూజ టిక్కెట్ ధర: 300

గణపతి పురాణంలో సహస్రనామాల్లో 'మోదక ప్రియాయనమః' అని ఉంది. మోదకం అంటే కుడుములు అని అర్థం. హిందువులు ఏ శుభకార్యం చేయాలన్న ముందుగా వినాయకుడికి కుడుములు నైవేద్యంగా సమర్పిస్తారు. ఆలయంలో గణపతి మోదక పూజ చేయడం వల్ల స్వామివారి అనుగ్రహం పొందుతారు.

సహస్ర , వ్రతపూజ టిక్కెట్ ధర: రూ. 150, రూ. 58

సేవాఫలితం: 'కలౌ గణేశ' స్మరణాముక్తి అన్న నానుడిని అనుసరించి స్వామివారికి 1008 నామాలు అర్పించడం వల్ల విశేషఫలం కలుగుతుంది.

మూల మంత్రార్చన టిక్కెట్ ధర: రూ. 300

సేవాఫలితం: వినాయకుని గణాధిపతిగా నియమించిన తర్వాత.. అక్కడ విష్ణుమూర్తి దర్శనమిచ్చారు. వినాయకుడు విష్ణువు చేతిలోని సుదర్శన చక్రాన్ని తీసుకున్నాడు. విష్ణువు అడిగినా తిరిగి ఇవ్వలేదు. దీనికి బదులుగా ఏదైనా వరం కోరుకొమ్మని విష్ణుమూర్తి అంటే త్రినేత్రములు గల శిరస్సు కావాలని గణపతి కోరతాడు. అప్పుడు విష్ణుమూర్తి బ్రహ్మదేవుని సహాయంతో నారికేళాన్ని స ృష్టించి ఇచ్చాడని పురాణాలు చెబుతున్నాయి. అందుకే గణపతిని అవాహనం చేసి నారికేళంతో పూజిస్తే మహాగణపతి సంతుష్ఠి చెందుతారు. సకల విఘ్నాలు తొలగి సుఖశాంతులు కలుగుతాయి.

సంకటహర గణపతి వ్రతం టిక్కెట్ ధర: రూ. 151

సేవాఫలితం: గణేశ పురాణంలో ఈ వ్రతానికి విశేష స్థానం కల్పించారు. దీన్ని శ్రీ క ృష్ణుడు, బ్రహ్మదేవుడు తదితరులు ఆచరించారు. సంతానం, వ్యాపార అభివ ృద్ధి, సకల విఘ్నాలు తొలగడం, ముఖ్యంగా కోర్టు వ్యవహారాల్లో జయం కలగడానికి దీన్ని ఆచరిస్తారు.

పూలంగి సేవ టిక్కెట్ ధర: రూ. 1,000

సేవాఫలితం: వివిధ రకాలైన పుష్పాలను గర్భాలయం, అంత్రాలయం, అర్ధమండపం, స్వామివారికి విశేష పుష్పాలకంరణ చేస్తారు. రంగుల పుష్పాలతో స్వామివారిని పూజించడం వల్ల లక్ష్మీ అనుగ్రహం, సౌభాగ్యం కలుగుతాయి.

అక్షరాభ్యాసం టిక్కెట్ ధర: రూ. 116

సేవాఫలితం: చదువుల తండ్రి వినాయకుడు. అలాంటి వినాయకుడి ఆలయం వద్ద అక్షరాభ్యాసం చేసుకుంటే పిల్లల చదువులు వ ృద్ధి చెందుతాయని భక్తుల నమ్మకం. ఆలయంలో నిత్యం అక్షరాభ్యాసం జరుగుతుంటుంది.

అన్నప్రాసన టిక్కెట్ ధర: రూ.116

సేవాఫలితం: పిల్లలకు అన్నప్రాసనం, విశిష్ఠరోజున చేస్తారు. విఘ్నాలను తొలగించే వినాయకుని ఆలయంలో అన్నప్రాసన చేయడం శుభం. ఇక్కడ అన్నప్రాసన చేయడం వల్ల పిల్లలకు జీవితంలో మంచి జరుగుతుంది. మొదటి పూజలు అందుకునే వినాయకుడి ఆలయంలో అన్నప్రాసన చేస్తే మంచిదని పురాణాలు చెబుతున్నాయి.

వివాహ ఆహ్వానపత్రికలకు పూజలు టిక్కెట్ ధర: రూ. 51

సేవాఫలితం: వివాహం చేసుకునే నూతన జంటలకు సంసార జీవితంలో ఎలాంటి ఒడిదొడుకులు జరగకుండా ఉండాలని వినాయకుని చెంత పూజలు చేస్తారు.

# రక్తం పీల్చేసే.. తలసేమియా!

**రక్తం..**
**శరీరాన్ని నడిపిస్తుంది. రక్త ప్రసరణ నిరంతర ప్రక్రియ. శరీరం చేసే పని.. ఖర్చయిన రక్తాన్ని బట్టి కొత్త రక్తం ఉత్పత్తి అవుతుంది. కానీ.. కొందరు చిన్నపిల్లల్లో రక్తం నీళ్లు తాగినట్లే ఖర్చవుతుంది. ఉత్పత్తి కూడా మందగిస్తుంది. మరి బతికేది ఎట్లా? శరీరం పనిచేసేది ఎట్లా? నిరంతరాయంగా రక్తం ఎక్కించడం ఒక్కటే మార్గం. మే 8న అంతర్జాతీయ తలసేమియా దినోత్సవం సందర్భంగా దీని గురించి తెలుసుకుందాం!అవయవాలన్నీ సక్రమంగా పని చేయాలంటే రక్తం అవసరం. మానవ జీవక్రియలన్నీ రక్త ప్రసరణ ఆధారంగానే జరుగుతాయి. ఎర్ర రక్తకణాలైనా.. తెల్ల రక్తకణాలైనా సమాన స్థాయిలో ఉంటేనే ఆరోగ్యంగా ఉంటా రు. అయితే కొందరి శరీరంలో ఎర్ర కణాలు తగ్గుతాయి. అవసరమైనంత రక్తం ఉత్పత్తి కాదు. ఇదే తలసేమియా.**

### ఏంటీ తలసేమియా?

ఎముక మూలుగలో హిమోగ్లోబిన్ ఉండే ఎర్రరక్తకణాల ఉత్పత్తి నిలిచిపోవడాన్ని తలసేమియా వ్యాధి అంటారు. మేనరికపు వివాహాలు చేసుకున్న తల్లిదండ్రుల వల్ల జన్యుపరంగా ఇది సంక్రమిస్తుంది. సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ లెక్కల ప్రకారం ప్రపంచంలో 4.5% మంది చిన్నారులు ఈ వ్యాధితో బాధపడుతున్నారు. 25% మంది పుట్టుకతోనే ఈ వ్యాధిగ్రస్తులయ్యే ప్రమాదం ఉంది. మిగతా 25% మంది సంపూర్ణ ఆరోగ్యవంతులు కావచ్చు. మరో 50% కేవలం వాహకులుగా మిగిలిపోవచ్చు. వీరికి పెద్దగా సమస్యలు ఉండవు. కానీ మరో వాహకుడి ద్వారా కలిగిన సంతానానికి మాత్రం తలసేమియా వస్తుంది.

### ఎన్ని రకాలు? తలసేమియా రెండు రకాలు.

**1.ఆల్ఫా తలసేమియా ఇది రెండు రకాలు.**

హిమోగ్లోబిన్ హెచ్: ఎముకల సంబంధిత సమస్యలు వస్తాయి. నుదురు, దవడల వద్ద ఎముకలు పరిమాణానికి మించి పెద్దగా ఉంటాయి. బుగ్గలు పెరుగుతుంటాయి. కామెర్లు సోకి, చర్మం పసుపురంగులోకి మారిపోతుంది. కళ్లల్లోని నల్ల గుడ్డు పెద్దగా కనిపిస్తుంది. హైడ్రాప్స్ ఫెటలిస్: ఇది సోకిన శిశువులు జన్మించిన కొద్దిరోజులకే మరణిస్తారు. కొంతమంది గర్భంలోనే చనిపోతుంటారు. 2.బీటా తలసేమియా: ఇది మేజర్ తలసేమియా, ఇంటర్మీడియా తలసేమియా అని రెండు రకాలు. పిల్లలకు రెండేళ్ల వయస్సు రావడానికి ముందే మేజర్ తలసేమియా లక్షణాలు బయటపడతాయి. ఈ వ్యాధివల్ల బీటా గ్లోబిన్ జన్యువులు ప్రభావితమవుతాయి. పిల్లల ప్రాణానికి ప్రమాదం కలిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఇది సోకినవారికి తరచుగా రక్తాన్ని ఎక్కిస్తుండాలి. ఇంటర్మీడియా తలసేమియా తీవ్రత బీటా కంటే తక్కువగా ఉంటుంది.

### లక్షణాలు

-తలసేమియా వ్యాధి సోకిన పిల్లల్లో లక్షణాలు ముందుగా బయటపడవు. కాస్త ఆలస్యంగా బయటపడుతాయి.
-ఈ వ్యాధి చిన్నారులలో మూడు నెలల వయస్సు నుంచి 18 నెలల వయస్సు మధ్య బయటపడుతుంది.
-ముఖం పీక్కుపోయి, బాల్యంలోనే ముడతలు పడినట్టుగా ఉంటుంది.
-తరచుగా అనారోగ్యాలు వస్తుంటాయి.
-ఆకలి సరిగా ఉండదు. మందకొడిగా ఉంటారు.
-శారీరక ఎదుగుదల కనిపించదు.
-పిల్లలు పాలిపోయినట్టుగా ఉంటారు. శరీర రంగులోనూ తేడా ఉంటుంది.
-కామెర్లు సోకి చర్మం పసుపు రంగులోకి మారుతుంది.
-కొన్నిసార్లు కళ్లల్లోని తెల్లగుడ్డు పసుపు రంగులో కనిపిస్తుంది.
-బొడ్డు భాగంలో వాపు ఉంటుంది.

### నిర్ధారణ ఎలా?

తలసేమియా వ్యాధిని నిర్ధారించడానికి కొన్ని ముఖ్యమైన పరీక్షలు చేయాలి. దంపతులు, గర్భిణులకు హెచ్‌బీ, ఎ2 స్థాయి రక్త పరీక్షలు చేస్తారు. గర్భిణులకు సీవీసీ శాంపిల్ పరీక్షలు చేసి శిశువుకు తలసేమియా ఉందా లేదా? అన్న విషయం నిర్ధారిస్తారు. హిమోగ్లోబిన్ ఎలక్ట్రోఫోరెసిస్ పరీక్ష ద్వారా ఈ వ్యాధి లక్షణాలను తెలుసుకోవచ్చు. ఈ పరీక్ష ద్వారా ఎర్ర రక్తకణాల్లో ఉన్న వివిధ కణజాలాలను వేరుచేస్తారు. వాటిలో విభిన్నంగా ఉన్న కణజాలాలను గుర్తిస్తారు.

### ఎలా వస్తుంది?

ఆక్సీజన్‌ను రక్తం ద్వారా శరీరంలోని అన్ని భాగాలకూ అందించే బాధ్యత హిమోగ్లోబిన్‌దే. తలసేమియా రోగుల్లో శరీరానికి అవసరమైనంతగా ఎముకల మూలుగల్లో హిమోగ్లోబిన్ ఉత్పత్తి కాదు. కొన్నిసార్లు ఉత్పత్తయినా ఎక్కువకాలం నిల్వ ఉండదు. హిమోగ్లోబిన్ నిల్వలు దారుణంగా పడిపోతాయి. అలా పడిపోయిన ప్రతిసారీ హిమోగ్లోబిన్‌ను కృత్రిమంగా రక్తం ద్వారా అందించాలి. సకాలంలో అందించకపోతే ప్రాణం పోతుంది. తల్లిదండ్రుల్లో ఉండే జన్యుపరమైన లోపాల కారణంగా ఈ వ్యాధి పిల్లలకు సంక్రమిస్తుంది. జన్యువుల్లో వ్యత్యాసాలు ఉన్నప్పుడు తలసేమియా వస్తుంది.

### జాగ్రత్తలు ఏంటి?

-ఎట్టి పరిస్థితుల్లోనూ మేనరికపు వివాహాలు, రక్త సంబంధీకులు, దగ్గరి బంధువుల మధ్య వివాహాలు చేసుకోకూడదు.
-దూరపు సంబంధాలైనా వివాహానికి ముందుగానే రక్త పరీక్షలు చేయించుకోవడం చాలా అవసరం.
-తలసేమియా ఉన్నట్టు రక్త పరీక్షల్లో తేలితే ముందే జాగ్రత్తపడే అవకాశం ఉంటుంది.
-తలసేమియా సోకిన వారికి రక్తం ఎక్కించిన ప్రతిసారీ ల్యూకో డిప్లీషన్ ఫిల్టర్లు వాడాలి.
-క్రమం తప్పకుండా దంత, గుండె, మూత్రపిండాల, క్యాల్షియం, ఫాస్పరస్ స్థాయిలను తెలిపే పరీక్షలు చేయిస్తుండాలి.
-వ్యాధి నిరోధక టీకాలు వేయించాలి. అప్పడే ఆ బిడ్డ ఆరోగ్యంగా ఉంటాడు.
-తలసేమియా గల పిల్లలకు వ్యాధి నిరోధకశక్తి తక్కువగా ఉంటుంది. అందువల్ల ఎలాంటి ఇన్ఫెక్షన్లు సోకకుండా చూసుకోవాలి.
-నెలకు సుమారు రూ.10 వేల నుంచి రూ.20 వేల వరకు మందుల కోసం తప్పనిసరిగా ఖర్చు చేయాలి.





### చికిత్స ఏంటి?

తలసేమియా వ్యాధి లక్షణాలను బట్టి చికిత్స చేయాల్సి ఉంటుంది. శరీరంలో ఎర్ర రక్త కణాల సంఖ్యను పెంచడానికి తరచుగా రక్తాన్ని ఎక్కిస్తుండాలి. కొంతమందికి ప్రతి ఇరవైఒక్క రోజులకు ఒకసారి రక్తాన్ని ఎక్కించాలి. ఎముకల్లో ఉన్న కణాలను మార్పిడి చేసి వ్యాధిని నివారించవచ్చు. దీన్ని వైద్య పరిభాషలో బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంట్ అంటారు. ఐతే.. తలసేమియా రోగులందరికీ ఇది చేయడం సాధ్యం కాదు. రక్తం ఎక్కించిన రోగుల్లో ఐరన్ సాధారణ స్థాయికి మించి ఉంటుంది. ఊపిరితిత్తులు, గుండెపై ప్రభావం చూపుతుంది. అలాంటి రోగులు ఐరన్ కేలేషన్ థెరపీ చేయించుకోవాలి. ఈ థెరపీని ఇంజక్షన్ రూపంలో తీసుకోవాలి. శరీరంలో అదనంగా ఉన్న ఐరన్ కణాలను ఇది బయటకు పంపుతుంది.



# చిన్న వయసులో గుండె సమస్యలా..

**వీలైనంత త్వరగా ఆ జాడ్యాలను వదిలించుకోవాల్సిందే!**

గుండె.. మానవుని శరీరంలో అత్యంత ప్రధానమైంది. పుట్టిన క్షణం నుంచీ అన్ని అవయవాలకూ నిరంతరం రక్తాన్ని పంపింగ్ చేస్తూనేఉంటుంది. ఒక్క క్షణమైనా విరామం లేకుండా.. మనిషి చనిపోయేంత వరకూ బాధ్యతలు నిర్వర్తించే ఏకైక అవయవం ఇదే. గుండె పనితీరుపైనే మనిషి జీవితకాలం ఆధారపడి ఉంటుంది. అదే సమయంలో మనిషి జీవన శైలి కూడా గుండె ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తుంది. దారి తప్పుతున్న జీవన విధానాన్ని సరిదిద్దుకోలేకపోతే గుండెకు గండమేనంటున్నారు నిపుణులు.

మారుతున్న కాలంతోపాటు మనిషి జీవన విధానం, ఆహారపు అలవాట్లలోనూ అనేక మార్పులు చోటుచేసుకుంటున్నాయి. మన జీవితాల్ని సుఖమయం చేయడానికి అందుబాటులోకి వస్తున్న ఆధునిక సౌకర్యాలు, అత్యాధునిక సాంకేతికత ప్రత్యక్షంగాను, పరోక్షంగాను గుండెకు గునపపు పోట్లు పొడుస్తున్నాయి. ఒకప్పుడు 60-70 ఏండ్లు నిండిన వారిలోనే కనిపించిన గుండె సమస్యలు నేడు పాతికేండ్ల యువతలో కూడా బయటపడుతున్నాయి. వయసు పైబడిన వారిలో హృద్రోగ సమస్యలకు ప్రత్యేకమైన కారణాలంటూ ఉంటాయి. కానీ చిన్న వయసులో ఇబ్బందిపెట్టే హృద్రోగాలకు మానవ తప్పిదాలే మూలమని హెచ్చరిస్తున్నారు వైద్యనిపుణులు. వీలైనంత త్వరగా ఆ జాడ్యాలను వదిలించుకోవాలని సూచిస్తున్నారు.

### మానసిక ఒత్తిడి

ఒకప్పుడు ఉమ్మడి కుటుంబాలు ఉండేవి. ఏవైనా ఇబ్బందులు వస్తే కుటుంబ సభ్యులంతా కలిసి ఆ సమస్య పరిష్కారానికి కృషి చేసేవారు. అనుభవ సంపన్నులైన పెద్దలు సలహాలు, సూచనలు ఇచ్చేవారు. ఎవరికివారు ఉన్నదానితో సంతృప్తి పడేవారు. ప్రస్తుతం ఆ పరిస్థితి లేదు. న్యూక్లియర్ ఫ్యామిలీస్ పెరిగిపోతున్నాయి. ఏదైనా సమస్య వచ్చిపడితే చెప్పుకొని బాధపడటానికి, ఏదైనా పరిష్కారం అడగటానికి పెద్దదిక్కు లేకుండా పోయింది. కెరీర్‌లో పోటీతత్వం అధికమైంది. ఫిట్ ఆర్ క్విట్.. రెండే మార్గాలు. మనుగడ కోసం పోరాడాల్సిందే. ఒత్తిడిని భరించాల్సిందే. ఆ ప్రభావం చదువుల మీదా పడుతున్నది. ప్రాథమిక పాఠశాల స్థాయిలోనే అపసవ్య ధోరణి ఆరంభం అవుతున్నది.

### ఆ ఒక్కటే కాదు

ప్రపంచ వ్యాప్తంగా గుండెపోటు మరణాలకు కార్డియో వాస్క్యులర్ డిసీజ్(సీవీడీ) ప్రధాన కారణమని చెబుతారు. కానీ అన్ని సందర్భాల్లోనూ సీవీడీ వల్లే గుండెపోటు వచ్చే అవకాశం తక్కువ. గుండె అనేది ఒక యంత్రం లాంటిది. అది పనిచేయడానికి వేర్వేరు విభాగాల సహకారం అవసరం. గుండెలోని నాలుగు ప్రధాన భాగాలకూ నిర్దిష్టమైన విధి విధానాలు ఉంటాయి.



### 1. కండరాలు

ఇవి పంపులా పనిచేస్తాయి. శరీరంలోని ఇతర భాగాలకు రక్తాన్ని సరఫరా చేసే శక్తిమంతమైన గూడ్సు బండిలా కూడా వ్యవహరిస్తాయి. ఈ కండరాలు బలహీనమైనప్పుడు గుండె విఫలం అవుతుంది.

### 2. కవాటాలు

గుండె గదిలో నాలుగు కవాటాలు ఉంటాయి. ఇవి తెరుచుకోవడం, మూసుకోవడం ద్వారా హృదయ స్పందన జరుగుతుంది. రక్తం ఒకే దిశలో ప్రవహించేందుకు ఈ కవాటాలు దోహదపడతాయి. తెరుచుకోవడం, మూసుకోవడం అనే ప్రక్రియ సరిగ్గా జరగకపోతే గుండె పనితీరుకు అవరోధం ఏర్పడుతుంది. ఎకో కార్డియోగ్రామ్(2డి-ఎకో), ఎంఆర్‌ఐ పరీక్షల ద్వారా గుండె కవాటాల పనితీరు, గుండె పంపింగ్ సామర్థ్యాన్ని తెలుసుకోవచ్చు.

### 3.విద్యుత్ వ్యవస్థ

గుండె కండరాలలోని సన్నని క్లిష్టమైన ఫైబర్స్ ద్వారా గుండె లోలోపల విద్యుత్ ప్రసరణ జరుగుతుంది. రక్తాన్ని పంపింగ్ చేసి.. బయటికి పంపడానికి ఈ విద్యుత్ ప్రసరణ వ్యవస్థ ఉపయోగపడుతుంది. అయితే, ప్రసరణలో ఏర్పడే అసాధారణ పరిణామాల్ని 'అరిత్మియా' అంటారు. ఈసీజీ పరీక్షల ద్వారా ఈ మార్పులను గుర్తించవచ్చు.

### 4. రక్తప్రవాహ వ్యవస్థ

గుండె బయటి ఉపరితలంపై రక్తనాళాల సమూహం ఉంటుంది. వీటినే కరొనరీ ధమనులు అంటారు. ఇవి గుండె కండరాలకు రక్తాన్ని సరఫరా చేస్తాయి. ఈ రక్తనాళాల్లో లేదా ఇతర భాగాల్లో కొలెస్ట్రాల్ వంటివి పేరుకుని పోయినప్పుడు..రోగులు గుండెపోటుతో మరణించే అవకాశం ఉంది.

### జీవనశైలి ప్రభావం

సాధారణంగా గుండెపోటుకు రక్తపోటు, మధుమేహం ప్రధాన కారణాలని చెబుతారు. కానీ ఈ రెండు సమస్యలూ లేనివారికి కూడా గుండెపోటు వస్తున్నది. ప్రత్యేకించి, యుక్తవయసు వారిలోనూ హృద్రోగాలు అధికంగా కనిపిస్తున్నాయి. దీనికి ప్రధాన కారణాలు.. మారుతున్న జీవన శైలి, ఆహారపు అలవాట్లు, శారీరక శ్రమ, వ్యాయామం లేకపోవడం.

### రక్తనాళాలు.. ధూమపానం

పొగ తాగడం వల్ల రక్తం చిక్కబడుతుంది. ఫలితంగా గడ్డకట్టే తత్వం పెరిగిపోతుంది. మృదువుగా ఉండాల్సిన రక్తనాళాలు కఠినంగా మారుతాయి. రక్తపోటు పైపైకి లేస్తుంది. మంచి కొలెస్ట్రాల్ తగ్గి, చెడు కొలెస్ట్రాల్ పెరిగిపోతుంది. రోగి పీల్చిన పొగ నేరుగా రక్తనాళాలను దెబ్బతీస్తుంది. దీనివల్ల రక్తం తక్షణమే గడ్డకట్టిపోయి.. గుండెపోటు వచ్చే అవకాశాలు అధికం. ఇక పొగతాగని వారిలో.. ఇతరులు వదిలే పొగను పీల్చడం వల్ల గుండెపోటు వచ్చే ప్రమాదం 20 శాతం వరకూ ఉంటుంది. ఈ పరిస్థితిని పాసివ్ స్మోకింగ్ అంటారు.

### రక్షణ కవచాలు..

డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి.
ధూమపానం మానేయాలి.
తాజా పళ్ళు, కూరగాయలు తీసుకోవాలి.
తీపి, ఉప్పు, నెయ్యి తగ్గించాలి.
ప్రాసెస్డ్, ప్యాకేజ్డ్ ఫుడ్ వద్దు.
బరువు పెరగకుండా చూసుకోవాలి.
వారానికి ఐదు రోజులు.. రోజూ కనీసం 30 నిమిషాలు వాకింగ్, జాగింగ్, స్విమ్మింగ్ చేయాలి.
షుగర్, కొలెస్ట్రాల్ నియంత్రణలో పెట్టుకోవాలి.
తరచూ బీపీ పరీక్షించుకోవాలి.
మితిమీరిన వ్యాయామమూ వద్దు.
ఒత్తిడిని తగ్గించే యోగా, ధ్యానం తదితర మార్గాలు ఎంచుకోవాలి.
పాజిటివ్ దృక్పథాన్ని అలవరచుకోవాలి. ఆనందంగా ఉండాలి.
ఏడాదికి ఒకసారైనా కంప్లీట్ బాడీ చెకప్ చేయించుకోవాలి.
కనీసం ఏడుగంటలు నిద్రపోవాలి. లేకపోతే, జీవ గడియారం తీవ్రంగా దెబ్బతింటుంది.
చిన్న చిన్న పనులకే ఆయాసంగా అనిపించడం, గుండె స్పందన వేగం పెరగడం.. తదితర సమస్యలు కనుక ఉంటే వైద్యులను సంప్రదించాలి.
ఆహ్లాదాన్ని కలిగించే అలవాట్లను పెంపొందించుకోవాలి.

### కొలెస్ట్రాల్‌తో తిప్పలు

నాణ్యత లేని ఆహారం వల్ల చెడు కొలెస్ట్రాల్ పెరిగిపోతుంది. వ్యాయామం లేకపోవడంతో మంచి కొలెస్ట్రాల్ తగ్గిపోతుంది. ఈ అసమ తౌల్యం గుండెపోటుకు దారితీస్తుంది. నిజానికి, కొలెస్ట్రాల్ స్థాయిలో హెచ్చుతగ్గులు ఓ పట్టాన బయటపడవు. రక్త పరీక్షల ద్వారా మాత్రమే తెలుస్తాయి.

### ఆహారపు అలవాట్లు

రోజురోజుకూ యువత ఆహారపు అలవాట్లు మారిపోతున్నాయి. డీప్ ఫ్రై, బేకరీ ఐటమ్స్, ప్రాసెస్డ్ ఫుడ్ .. ఫ్యాషన్ అయిపోయింది. దీనివల్ల బరువు పెరిగి కొలెస్ట్రాల్, షుగర్ స్థాయిలు అధికం అవుతున్నాయి. అంతిమంగా గుండె సమస్యలకు దారితీస్తున్నాయి.

### శ్రమ లేకపోవడం

పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానం వల్ల మనిషి శారీరక శ్రమకు దూరమవుతున్నాడు. గతంలో మహిళలు ఇంటి పనుల్ని స్వయంగా చేసుకునేవారు. కానీ ఇప్పుడు పిండి రుబ్బడానికి, బట్టలు ఉతకడానికి, అంట్లు తోమడానికి కూడా యంత్రాలు వచ్చాయి. ఫలితంగా శారీరక శ్రమ తగ్గిపోయింది. పురుషుల విషయానికొస్తే.. ఆ రోజుల్లో వ్యవసాయమే ప్రధాన వృత్తి. భౌతికమైన శ్రమ ఎక్కువగా ఉండేది. ఇప్పుడు కంప్యూటర్లు రాజ్యమేలుతున్నాయి. గంటల తరబడి ఒకే చోట కూర్చోవాల్సి వస్తున్నది. కదలికలు మందగించాయి. దీనివల్ల బీపీ, మధుమేహం దాపురిస్తున్నాయి. ఈ పరిస్థితి హృద్రోగాలకు దారితీస్తున్నది.

### అధిక బరువు, ఊబకాయం

ఉండాల్సిన దానికంటే ఎక్కువ బరువు ఉన్నారంటే.. ఊబకాయానికి చేరువ అయినట్టే. దీన్ని బీపీ, మధుమేహం తదితర రుగ్మతలకు ప్రారంభ దశగా భావించాలి. ఎవరికైనా, బరువు హఠాత్తుగా పెరిగిపోదు. క్రమంగా అధికం అవుతూ వస్తుంది. ప్రారంభంలోనే దాన్ని నియంత్రించాలి.

### దురలవాట్లు

ధూమపానం, మద్యపానం స్టేటస్ సింబల్‌గా మారాయి. చాలామంది డ్రగ్స్‌కు బానిసలు అవుతున్నారు. చిన్నవయసు గుండెపోట్లకు ఇదో కారణం. మాదక ద్రవ్యాల ప్రభావంతో గుండె రక్తనాళాలు కుంచించుకుపోతాయి. గుండెకు రక్త సరఫరా మందగించి గుండెపోటుకు దారితీస్తుంది. అంటే, మన గుండెకు మనమే శత్రువులుగా మారుతున్నాం. మన జీవన విధానం, ఆహారపు అలవాట్లు గుండె పనితీరుకు ఇబ్బందులు కలిగిస్తున్నాయి.

సగానికి సగం మంది.. అపసవ్య జీవన విధానం, అనారోగ్యకర ఆహారం, ధూమపానం, మద్యపానం, డ్రగ్స్ తదితర దురలవాట్ల వల్లనే గుండె వ్యాధులకు గురవుతున్నారు. తప్పులను సరిదిద్దుకుంటే.. గుండెను భద్రంగా కాపాడుకోవచ్చు. ధర్మో రక్షతి రక్షితః ధర్మాన్ని కాపాడితే ధర్మమూ మనల్ని కాపాడుతుంది. గుండెకూ ఈ పోలిక వర్తిస్తుంది. గుండెను మనం రక్షించుకుంటే, మనల్ని గుండె రక్షిస్తుంది.